

18 వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్





గురువారం 12 సెప్టెంబర్ 2024 పేజీలు 11


# ఎస్టీపీలపై ఎండీ సమీక్ష

- మరో 6 ఎస్టీపీలు ప్రారంభానికి సిద్ధం
- నాగోలు, ఫతేనగర్, మిరాలం, ఖాజాకుంట, పటేల్ చెరువు, సఫిల్ గూడ ఎస్టీపిల నిర్మాణం పూర్తి
- నెలాఖరుకు ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించిన ఎండి అశోక్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గడువులోగా ఎస్టీపీల నిర్మాణం పూర్తి చేయాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎస్టీపీల నిర్మాణంపై ఆయన బుధవారం సమీక్షించారు.ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్టీపీల నిర్మాణంపై నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అందుకోసం ప్రతి వారం డైరెక్టర్, సీజీఎం స్థాయిలో పనులు సమీక్షించాలని తెలిపారు. వారం రోజుల పనితీరును అధికారులకు సమర్పించాలని నిర్మాణ సంస్థ ప్రతినిధుల్ని ఆదేశించారు. ఏకకాలంలో అన్ని పనులు పూర్తయ్యేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. విద్యుత్, స్థలం, న్యాయ పరమైన సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. తుది దశలో ఉన్న ఎస్టీపీల నిర్మాణం పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

**ప్రారంభానికి సిద్ధంగా మరో 6 ఎస్టీపీలు..** జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న వాటిల్లో.. ఇప్పటికే 4 ఎస్టీపీలు (కోకాపేట, దుర్గం చెరువు, పెద్ద చెరువు, నల్లచెరువు) ప్రారంభమయ్యాయి. మరో 6 ఎస్టీపీలు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో నాగోల్, ఫతే నగర్, మిరాలం, ఖాజాకుంట, మియాపూర్ – పటేల్ చెరువు, సఫిల్ గూడ ఎస్టీపీలున్నాయి. వీటిని ఈ నెలాఖరుకు ప్రారంభించడానికి సిద్ధం చేయాలని, మిగిలిన ఎస్టీపీలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, సీజీఎంలు, జీఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## గ్రేటర్‌లోనే అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించాలి

- నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు, నమ్మిన ఆశయం కోసం కట్టుబడిన పార్టీ బీజేపీ
- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో గల ఎస్ఆర్ కన్వెక్షన్ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి గారి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన సంస్థాగత పర్వం బీజేపీ సభ్యత నమోదు కార్యక్రమంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతీ ఒక్కరు మిగతా 2లో



### గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని

## పరిశుభ్రంగా ఉంచుదాం

### డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి




డిప్యూటీ సిటీ ఇన్చార్జ్ మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు టీ.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ద్వారా సమకూర్చిన మిగతా 2లో

## ప్రజల కోసం కలిసికట్టుగా పని చేయాలి



- హిమాయత్ నగర్‌లో ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం
- సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపరాదు
- అభివృద్ధిలో డివిజన్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలి
- అధికారుల మధ్య సమన్వయం తప్పనిసరి
- నెలలో ఒకసారి అధికారులతో సమావేశం నిర్వహణ
- ప్రజల ఫిర్యాదులకు అధికారులు స్పందించాలి
- కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ వెల్లడి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్లోని తాజ్ మహల్ హెూటల్ లో బుధవారం అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, జలమండలి జిఎం రామకృష్ణ, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ హేమలత, ఎస్సై వెంకటేష్, లతోపాటు డివిజన్లోని వివిధ బస్తీల నాయ కులు, ప్రజలు పాల్గొని తమ సమస్యలను అధికారులకు తెలియపరిచారు. మిగతా 2లో

# ప్రజల కోసం కలిసికట్టుగా పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**డివిజన్లో ప్రధానంగా డ్రైనేజ్, తాగునీరు ,రోడ్లు, పారిశుధ్యం, ట్రాఫిక్, స్ట్రీట్ లైట్స్, చెట్ల తొలగింపు పై నాయకులు ఫిర్యాదు చేశారు. అక్షయ హోటల్ రోడ్డు కుంగే ప్రమాదం ఉన్నదని, అధికారుల మధ్య సమన్వయ లోపంతో వేసిన నూతన రోడ్లు సైతం డ్యామేజ్ అవుతున్నట్లుగా తెలిపారు. ఇంజనీరింగ్ , సీవరేజ్ అధికారుల మధ్య సమన్వయం లేదని ,గాంధీ కుటీర్ బస్తీలో డ్రైనేజ్ వాటర్ లైన్ సమస్య ఉన్నదని, అధికారులు అపార్ట్మెంట్ ల వద్ద ఉన్న సమస్యలనే పరిష్కరిస్తున్నట్లు , స్లమ్ ప్రాంతాలలో సమస్యలను పట్టించుకోవడంలేదని నాయకులు అశోక్ ఫిర్యాదు చేశారు. హోండా షోరూం వద్ద పార్కింగ్ సమస్యతో ట్రాఫిక్ జామ్ అవుతున్నదని ఉదయం వేళలో స్ట్రీట్ నెంబర్ 7 లో ఉన్న స్లేట్ స్కూల్, మదీనా, నారాయణ హై స్కూల్ వద్ద ట్రాఫిక్ జామ్ అవుతున్నట్లు తెలిపారు రెసిడెన్షియల్ ప్రాంతాల్లో విద్యాసంస్థలకు పర్మిషన్ ఎలా ఇస్తారని సర్ఫరాజ్ నిలదీశారు. బగీఖా నాలో పొల్యూషన్ వాటర్ సిసి రోడ్డు సమస్య ఉన్నట్లు తెలిపారు వై జంక్షన్ లో డ్రైనేజ్ లైన్ సమస్య వాసవి స్కూల్ వద్ద రోడ్డును తవ్వి వదిలేసినట్లు తెలిపారు డివిజన్లో నూతన డ్రైనేజీ లైన్లు వేసిన సమస్యలు తీరడం లేదని నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. సిసి కెమెరాలు ,ఎలక్ట్రిక్ వైర్ల సమస్య, ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడం, కేబుల్ వైర్ల సమస్య తీవ్రంగా వేధిస్తున్నట్లు తెలిపారు విద్యుత్ అధికారుల పనితీరు సక్రమంగా లేదని ఫిర్యాదు చేశారు. చెట్ల కటింగ్ లో నిర్లక్ష్యం, వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. కొన్ని బస్తీల్లో పారిశుధ్య పనులు అలసత్వంతో జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యలను విన్న ఆయా విభాగాల అధికారులు స్పందిస్తూ.. తమ తమ వివరణను అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. డివిజన్ అభివృద్ధిలో అందరి సహకారం ఉండాలని కోరారు. నెలలో ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. చివరగా సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ మాట్లాడుతూ... అధికారుల పనితీరుతో సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని కోరారు. అందరం సేవా భావంతో పనిచేయాలని అన్నారు.తమకు పదవులు ముఖ్యం కాదని , ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డివిజన్ అభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహిస్తామని అన్నారు. నగరంలో డివిజన్ ను మొదటి స్థానంలో నిలపటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అనంతరం ఇటీవల కురిసిన వర్షాలకు డివిజన్లో విజయవంతంగా తమ సేవలు అందించి ప్రజల కు అండగా నిలిచినందుకు కార్పొరేటర్ దంపతులు జిహెచ్ఎంసి డీసీ, జలమండలి జీఎం ,హెల్త్ డిపార్ట్మెంట్ డా. హేమలతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ,జలమండలి, ఎం, ఎలక్ట్రిసిటీ ,ట్రాఫిక్, హెల్త్, పోలీస్, వెటర్నరీ ,హార్టికల్చర్, పారిశుధ్య అధికారులు, వివిధ బస్తీల ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని

# పరిశుభ్రంగా ఉంచుదాం




**మొదటి పేజీ తరువాయి :**కొత్త చేత తరలింపు బారో (వీల్ బారో ఫ్రేమ్) లను పారిశుద్ధ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా, చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అధికారులు తెరవగా ప్రజలను చైతన్యవంతులుగా చేయాలని కోరారు. పరిసరాలు శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలనే సూచన చేశారు. పారిశుధ్య కార్మికులకు సహకరించాలి, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కొత్త వీల్ బారోస్ వల్ల పారిశుద్ధ కార్మికులకు కొంత శ్రమ తగ్గి, చెత్త తరలింపు సులభతరం అవుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, శానిటేషన్ డీఈ వెంకటేష్, ఎస్ ఎఫ్ జే, ఎస్ ఎఫ్ ఏ లు, కాంగ్రెస్ నాయకుడు పవన్ కళ్యాణ్, స్థానిక కాలనీ వాసులు సాయి కుమార్, నరేష్, విశ్వ, జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తరచుగా మొరాయిస్తున్న జిల్లా కలెక్టరేట్‌లోని రెండు లిఫ్ట్‌లు

### నూతన లిఫ్ట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోగల" స్నేహ సిల్వర్ జూబ్లీ" కాంప్లెక్స్‌లోగల రెండు లిఫ్ట్‌లు తరచుగా మొరాయిస్తున్నాయి. అప్పుడప్పుడు ఇంజినీరింగ్ అధికారులు తగిన చొరవ తీసుకుని మొరాయిస్తున్న లిఫ్ట్‌కు తాత్కలికంగా మరమ్మతులు పనులు చేపట్టి చేతులుదులుపుకునేవారు . అయితే సమస్య తారస్థాయికి చేరడంతో, ఇక్కడి రెండు లిఫ్ట్‌లు ఏకంగా పనిచేయకుండ మిగిలిపోయాయి. ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, గత కొన్ని రోజుల క్రితమే నూతన లిఫ్ట్‌ల ఏర్పాటుకు తగిన ఆదేశాలు జారీ చేయడంతో, ఏట్టకేలకు స్నేహ సిల్వర్ జూబ్లీ కాంప్లెక్స్‌లో త్వరలో మొరాయిస్తున్న రెండు లిఫ్ట్‌ల స్థానంలో నూతన లిఫ్ట్‌లు రాబోతున్నాయి. దీంతో గత కొన్ని రోజులుగా ఇక్కడి కాంప్లెక్స్‌కు పలు సమస్యలమీద, పనులమీద వచ్చే వారి సమస్యలకు శాశ్వతంగా లిఫ్ట్ సమస్యకు అడ్డుకట్టపడబోతుంది. నూతన లిఫ్ట్‌ల ఏర్పాటుకు శరవేగంగా సంబంధిత అధికారులు తగిన కసరత్తును ప్రారంభించినట్లు విశ్వాసనీయంగా తెలిసింది.



## ప్రశాంత్‌నగర్ ఫ్రెండ్స్ యూత్ గణనాథుడి వద్ద అన్నప్రసాద వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగణేష్ నవరాత్రులను పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద బుధవారం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి, స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, శ్రీ కనక దుర్గ దేవాలయం కమిటి చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డిలు విచ్చేసి గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, షణ్ముఖ్‌రెడ్డి, వినీత్‌రెడ్డి, వెంకట్, సాయి, మనీష్‌రెడ్డి, జిట్టా అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లోనే అత్యధికంగా

# సభ్యత్వ నమోదు చేయించాలి



**మొదటి పేజీ తరువాయి :** ఓ ప్రజాప్రతినిదిగా మారి గ్రేటర్ హైదరాబాద్ లోనే అత్యధికంగా బిజెపి సభ్యత్వం నమోదు చేపించాలని అన్ని అన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ బిజెపి పార్టీ నే నని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన భాద్యత మీ అందరి పై ఉందన్నారు.తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా, స్వచ్ఛమైన, నీతివంతమైన పాలన సాగాలంటే, బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రపంచ చిత్రపటం మీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ గారు. దీనిని మరింత ముందుకు తీసుకుపోవాలంటే మోదీగారికి 400 సీట్లు ఇద్దామని కోరుకున్నాం కానీ.ఎక్కడో దారితప్పింది అని ప్రజలు అనుకుంటున్నారు. నెహ్రూ తరువాత మూడవసారి ప్రధాని అయిన వ్యక్తి నరేంద్రమోదీ గారు, అధికాంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. బీజేపి లక్ష్యం పెట్టుకున్న 50 లక్షల సభ్యత్వం కావాలంటే ప్రతి ఇంటికి వెళ్ళాలని కోరుకుంటున్నా. నాయకులు సామర్థ్యం నాకు తెలుసు తెలంగాణలో అత్యధిక సభ్యత్వ నమోదు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేయాలని విజ్ఞప్తి చేస్తున్న.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోనీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మాజీ కార్పొరేటర్లు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,బూత్ కమిటీ ఇంచార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,శక్తి కేంద్రల ఇంచార్జిలు,డివిజన్ నాయకులు,బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు,మహిళా మోర్చా నాయకులు,కిసాన్ మోర్చా నాయకులు,ఎస్సీ మోర్చా నాయకులు,ఎస్టి మోర్చా నాయకులు,మైనారిటీ మోర్చా నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు ,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని బీఆర్ఎస్వీ నాయకులు మిద్దె సురేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఖ్యాతిని దశదిశలా ప్రచారం చేసిన సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ సాహిత్యం లో ఒక వృక్షముల నిలబడి గోల్కొండ పత్రిక ద్వారా ఎంతో మంది కవులను, రచయితలను వెలుగులోకి తీసుకురావడం జరిగింది. ఇలాంటి మహానుభావుడిని గుర్తించుకునే భాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేశారు.:**ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

## లక్ష బిల్వపత్రి, గరిక అర్చన పూజను అందుకున్న గణనాథుడు



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; శ్రీ వినాయక చవితి 5దవ రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీమతి అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ ఈరోజు రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో ఓల్డ్ బోయిగూడా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ మహా గణనాధునికి లక్ష బిల్వపత్రి మరియు గరిక అర్చన పూజను అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ , అత్తిలి మల్లికార్జున్ గౌడ్ మరియు ఓల్డ్ బోయిగూడా ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి పూజను నిర్వహించారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలను నిర్వహించిన తెల్ల హరికృష్ణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ మాధవరం కాలనీ ఏ బ్లాక్ రోడ్ నెంబర్ 2లోని శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్, యూత్ ఆధ్వర్యంలో నెలకొన్న విగ్నేశ్వరునికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు కుటుంబ సమేతంగా పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు తీసుకొని ఆ విగ్నేశ్వరుని కృపకుపాత్రులైనారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథునికి పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంతరావు, రామచంద్రరావు, తాండవ కృష్ణ, డాక్టర్ వంశీ, వజ్ర శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీధర్, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, చెంగల్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, మహిళలు సునీత, సుభాషిని, మంజుల, అన్నపూర్ణ, కరుణ, లక్ష్మి , వాణి తదితరులు పాల్గొన్నారు.




శ్రీకృష్ణ నగర్ అమరావతి ఉన్నత పాఠశాలలో గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక తరగతి చదువుతున్న విద్యార్థులు స్కూల్ లోన్ మట్టి గణనాథుడిని నిమ్మజ్జనం చేశారు. కార్యక్రమం లో ప్రిన్సిపల్ ప్రమోద్ రెడ్డి, కవితారెడ్డి, ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్, కెపిహెచ్బి డివిజన్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, శరత్, రాదేశ్యామ్, అనిల్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రాజేష్ రాయ్, రెడ్డి, శ్రీనివాస్, దేవా రాజ్ తదితరులు పాల్గొన్నారు.



వినాయక నవరాత్రుల సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గం పరిధిలోని కూకట్ పల్లి డివిజన్ కెపిహెచ్బి, బాలాజీనగర్, బాలానగర్ డివిజన్ లలో నెలకొల్పిన గణనాథుని దర్శించుకొని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దర్శించుకున్నారు.

# ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ సుప్రీం కోర్ట్ తీర్పును రద్దు చేయాలి

### - ఎస్సి, ఎస్టీ, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ - రాష్ట్ర ప్రభుత్వానికి బహిరంగ లేఖ విడుదల




హైదరాబాద్/ మేజర్ న్యూస్ :కుట్ర పూరి తంగా ఎస్సి, ఎస్టీ. రిజర్వేషన్ లపై మనువాద కేంద్రం కక్ష పూరితంగా పావులు కలిపి భవిషత్తులో రిజర్వేషన్ లను రద్దు చేయాలనే భారీ ప్రణాళికలో భాగమే రాష్ట్రాలకు ఎస్సి, ఎస్టీ వర్గీకరణ అధికారం కట్టబెట్టడం ద్రోహం అని ఎస్సి, ఎస్టీ, వర్గీకరణ పోరాట సమితి బుధవారం లిభర్టీ లోని డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ స్థాయిలో మోహరించిన దళిత, ఆదివాసి, గిరిజన మహిళలు, కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ సందర్బంగా పోరాట సమితి జాతీయ చైర్మన్, దళిత భాహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది, డ్లమూరి కృష్ణ స్వరూప్, సమితి వర్కింగ్ చైర్మన్, మాల మహానాడు (పి వి రావు) జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీ కృష్ణలు మాట్లాడుతూ...ఎస్సి, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్ అమలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలనిడిమాండ్ చేస్తూ, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రధాని మోడీ.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ల లను డిమాండ్ చేశారు. బాబాసాహెబ్ విగ్రహం వద్ద వివిధ మాల ఉప కుల సంఘాలు, పార్టీల అధ్యర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్బంగా దళిత బహుజన పార్టీ DBP ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక సమితి. మాలమహానాడు కార్యకర్తలు పెద్ద ఎత్తున వర్గీకరణ కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షులు. సమితి జాతీయ చైర్మన్. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్, పబ్బతి శ్రీ కృష్ణ ఇతర జాతీయ, రాష్ట్ర స్థాయి నేతల అధ్యర్యంలో భారీగా తరలిన దళిత, ఆదివాసిలు బాబాసాహెబ్ వి గ్రహం ముందు రహదారిపై కూర్చుని భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగం వ్యతిరేకంగా సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ను పునః సమీక్ష చేసి రద్దు చేయాలని. దీనికోసం ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర సర్కార్ తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే దాఖలు చేసిన వంద కు పైగా రివ్యూ పిటిషన్ లు సుప్రీం కోర్ట్ లో పెండింగ్ లో ఉన్నందునఎస్సి, ఎస్టీ వర్గీకరణ. క్రిమిలేయర్ అమలు కు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ చర్యలు చేపట్టడం సరైనది కాదన్నారు. వర్గీకరణ కు అనుకూలంగా గత ప్రభుత్వం చేసిన అసెంబ్లీ తీర్మానం ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వర్గీకరణ కు రేవంత్ రెడ్డి చర్యలు చేపడితే, కాంగ్రెస్ పైన తిరుగు బాటు చేస్తామని హెచ్చరి%ూ%చారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం నకు సమితి తరుపున లేఖ ను బహిరంగాను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాలమహానాడు (పి వి రావు)జాతీయ అధ్యక్షులు పబ్బాతి శ్రీ కృష్ణ. ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి వాడాల భాస్కర్.. మాలమహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు సి. హెచ్. రోజాలీల. మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అర్షల రాజు. దళిత బహుజన పార్టీ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు.దర్జీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెండ్యాల సుచంద్ర పాల్గొన్నారు.

## హైదరాబాదీ గృహ యజమానుల సౌకర్యాన్ని పెంచడం లక్ష్యంగా అధునాతన సిరీస్ 4 హోమ్ లిఫ్టను ప్రారంభించిన నిబావ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిబావ్ లిఫ్ట్స్ నాణ్యమైన ఇన్– హౌస్ మొబిలిటీ సొల్యూషన్లను అందించడానికి నిబద్ధతతో కొనసాగుతున్న భారతదేశపు అతిపెద్ద హోమ్ ఎలివేటర్ బ్రాండ్, దాని విప్లవాత్మక నిబావ్ సిరీస్ 4 హోమ్ లిఫ్టను ప్రవేశపెట్టింది. ఈ కొత్త ప్రయోగం అధునాతన సాంకేతికతను అద్భుతమైన డిజైన్తో సజావుగా అనుసంధానిస్తూ, హైదరాబాద్ గృహయజమానులకు విలాసవంతమైన అనుభవాన్ని అందిస్తోంది మరియు ఎనేబుల్ క్యాబిన్ డిస్నే, సహజమైన ఎల్.వో.పి డిస్ ప్లే మరియు లైడర్ 2.0 టెక్నాలజీ వంటి అత్యాధునిక ఫీచర్లతో కూడిన సౌకర్యాన్ని అందిస్తుందన్నారు. ఖచ్చితమైన నావిగేషన్ మరియు సున్నితమైన ల్యాండింగ్తో, నిబావ్ సిరీస్ 14 లిఫ్టు హోమ్ ఎలివేటర్ పరిశ్రమలో ఒక గొప్ప పురోగతికి నిదర్శనం. ప్రత్యేకమైన మిడ్నైట్ బ్లాక్ ఎడిష ఎడిషన్లో అందుబాటులో ఉన్నాయి, ఇవి గాలితో నడిచే లిఫ్టలో అత్యంత విశాలమైన క్యాబిన్ను అందిస్తాయి. ఈ లిఫ్టులు యాంబియంట్ లైటింగ్, న్యూజిలాండ్ ఉన్ని తివాచీలు, స్ట్రైట్ సీలింగ్లు మరియు లెదర్ ఫినిషింగ్ ఇంటీరియర్స్తో సహా స్టైలిష్ అంశాలతో రూపొందించబడ్డాయి. ఈ కార్యక్రమం బ్రాండ్ యొక్క ఫ్లాగ్షిప్ హైదరాబాద్ ఎక్స్పీరియన్స్ సెంటర్లో, డాక్టర్ సంజయ్ శ్రీరాంపూర్, పీడియాట్రిషియన్, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్, బంజారాహిల్స్ మరియు డాక్టర్ పి. నాగ భూషణం, జనరల్ ఫిజీషియన్, శ్రియ పాలీ క్లినిక్, చిక్కడపల్లి, హైదరాబాద్ల ఆధ్వర్యంలో జరిగింది, దీనికి నిబావ్ హోమ్ లిఫ్స్ నుండి సీనియర్ మేనేజ్మెంట్ హాజరయ్యారు.హైదరాబాద్ లో కొత్త ప్రోడక్టును ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సంస్థ సి.ఈ. ఓ విమల్ బాబు, %ఁ% వ్యవస్థాపకుడు, నిబావ్ లిఫ్ట్ "హైదరాబాద్లోని గృహయజమానులకు మా సరికొత్త ఆవిష్కరణను పరిచయం చేస్తున్నందుకు తాము గర్విస్తున్నామన్నారు. మా సిరీస్ 4 హోమ్ లిఫ్స్ సాటిలేని లగ్జరీ మరియు సౌలభ్యంతో మీ జీవన అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయి. మా కొత్త సిరీస్ 4 54 హౌస్ లిఫ్ట్స్ తో, ఇంటి ఇంటీరియర్కు దృశ్యమానంగా అద్భుతమైన జోడింపుని సృష్టించడం జరిగిందనీ అన్నారు.

# కార్మిక నాయకుడు ఆకుల శ్రీనివాస్ జన సమితిలో చేరిక



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కార్మికుల పక్షాన, కార్మికుల హక్కుల కోసం పనిచేయడానికి తెలంగాణ జన సమితి సిద్ధంగా ఉందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం వెల్లడించారు. ప్రముఖ కార్మిక నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు ఆకుల శ్రీనివాస్ తెలంగాణ జన సమితిలో చేరిన సందర్భంగా ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో కోదండరాం మాట్లాడుతూ మన గోడు వినిపించుకునే ప్రభుత్వం ఉన్నందున సమస్యలు పరిష్కరించుకోవడానికి ఒక తోవా దొరికిందని అన్నారు. జిహెచ్ఎంసిలో అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. రానున్న కాలంలో జన సమితిలో కి మరిన్ని చేరికలు జరగ నున్నాయని కోదండరాం ఈ సందర్భంగా వెల్లడించారు. జన సమితి పార్టీలో చేరిన ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ 2013 నుంచి కోదండరాం గారితో కలిసి పనిచేస్తున్నాను కార్మికుల హక్కుల కోసం మరింత పనిచేయడం కోసం తెలంగాణ జన సమితిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆకుల శ్రీనివాస్ తో పాటు జిహెచ్ఎంసి అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సంఘం నాయకులు జహీర్, యాకయ్య, జగదీష్, శివ, అనిత, మీనా, తదితరుల ఆధ్వర్యంలో సుమారు 200 మంది తెలంగాణ జన సమితి చేరారు. ఈ కార్యక్రమంలో జనసమితి నాయకులు పల్లె వినయ్, బైరి రమేష్, లక్ష్మారెడ్డి, రామచందర్, జశ్వంత్, సలీం పాషా, అరుణ్ కుమార్, జైపాల్ రెడ్డి, సురేష్, లక్ష్మణ్, పుష్పలీల, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BL IV ADDL SENIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT, AT: L B NAGAR

OS NO. 44 OF 2023

Between:
1.Ahsan Ali, & others ...Plaintiffs
AND
1.Saleh Bin Mohammed& others .......Defendants

TO,
1.Mohammed Zubair, S/o. M.A. Jabbar, ( D2) Aged about 45 years, Occ : Business, R/o. 18-7-423/756/1, AmannagarColony,Hyderabad
2.Syed Asad Ali, S/o. Syed Amjad Ali,( D3) Aged about 55 years, Occ: Business, R/o.16-2-708, Akbar Bagh, Malakpet, Hyderabad

Please take notice that, the above named Plaintiffs filed a suit for seeking declaration you are made as party to the above said suit, the matter is posted to 29-10-2024 for the appearance before the above said Court at 10.30 A.M. hence you are hereby directed to appear in person or through an advocate, before the above court on the above mentioned date, failing which the matter will be decided in Exparte.

( BY ORDER OF THE HON'BLE COURT )
Sd/- L.V.Ramana Rao,
Advocate for Plaintiffs
Office 305, III floor, Sri Venkata Sai Residency, Mylargadda,
Secunderabad PIN 500061
Cell : 9848288542

# సంస్కృతిని కాపాడాలి

- విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడు
- సనాతన ధర్మమే నిజమైన ధర్మం
- సంస్కృతి సేవల అభినందనీయం
- కెపిహెచ్బి సిఐ వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కెపిహెచ్బి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేశారు. రంగురంగుల హరివిల్లును వెదజల్లే విధంగా ఏర్పాటు చేసిన లైట్ల మధ్యన చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేపిహెచ్బి సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడని వినాయక పర్వ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు వినాయకుల వద్ద భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని సూచించారు. సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఇతర మతాలను గౌరవించాల్సిన బాధ్యత పౌరుల పైన ఉందన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారు బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. కెపిహెచ్బి కాలనీలో సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంప్రదాయ నృత్యం చేసిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావుకు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకల్, దేవ సహాయం రవి, రాజేష్ గౌడ్, అరవింద్ రెడ్డి, నలినీకాంత్, లుంగీరాజు, రాజు ముదిరాజు, శేషగిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు...

## ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌కు వెస్టర్న్ రైల్వే కంప్లీషన్ సర్టిఫికెట్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎల్ఇడీ వీడియో డిస్‌ప్లేల రూపకల్పన, అభివృద్ధి తయారీలో గ్లోబల్ లీడర్ అయిన ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, రైలు డిస్‌ప్లే బోర్డ్‌ను మార్చడం, ఎన్ఎంహెచ్, పిఎఫ్ వద్ద కొత్త సిజిఎస్ బోర్డ్‌ల ఏర్పాటు కోసం పశ్చిమ రైల్వే జోన్‌లోని రత్లాం డివిజన్ నుండి లెటర్ ఆఫ్ కంప్లీషన్, ఇన్‌స్టాలేషన్ సర్టిఫికేట్‌ను అందుకుంది. 2,ఎంఇఏ కింద 33 నంబర్ స్టేషన్ లలో రైలు డిస్‌ప్లే బోర్డులు, జిపిఎస్ గడియారాలు, అనలాగ్, జిపిఎస్ గడియారాల భర్తీ. కంపెనీ తన క్యూఐపి ఇష్యూని మూసివేసినట్లు కూడా ప్రకటించింది. 1,95,65,217 ఈక్విటీ షేర్లను అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు ఒక్కో షేర్‌కి ? 46 ఇష్యూ ధరతో జారీ చేయడానికి కేటాయింపును బోర్డు ఆమోదించింది. క్యూఐబి లలో, కంపెనీ అంటారా ఇండియా ఎవర్‌గ్రీన్ ఫండ్ లిమిటెడ్, కోయస్ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ మినర్వా వెంచర్స్ ఫండ్‌లకు షేర్లను కేటాయించింది. ఫిరోజ్‌పూర్ (ఎఫ్ జెడ్ ఆర్) డివిజన్‌లోని ప్రధాన, ముఖ్యమైన స్టేషన్‌లలో కోచ్ గైడెన్స్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు కోసం ఉత్తర రైల్వే జోన్‌లోని ఫిరోజ్‌పూర్ డివిజన్ నుండి అంగీకార పత్రాన్ని అందుకున్నట్లు ఇటీవల కంపెనీ ప్రకటించింది. పేర్కొన్న వర్క్ ఆర్డర్ యొక్క మొత్తం విలువ రూ. 3,04,95,149.54 , ఇంకా, హాపా స్టేషన్‌లో డిడబ్ల్యూకె పిఎఫ్-1 సిజిడిబి ఐపిఐఎస్ సిస్టమ్ పనిని పూర్తి చేసినందుకు కంపెనీ పశ్చిమ రైల్వే జోన్ లోని రాజ్‌కోట్ డివిజన్ నుండి లెటర్ ఆఫ్ కంప్లీషన్,ఇన్‌స్టాలేషన్ సర్టిఫికేట్‌ను అందుకుంది. ఇంతకు ముందు, కంపెనీ ఒక అనుబంధ సంస్థను కలిగి ఉందని ప్రకటించింది, అనగా ఎం ఎస్. ఎస్ఓఏ ఎలక్ట్రానిక్స్ ట్రేడింగ్ ఎల్ఎల్సి,దుబాయ్, యూఏఇ ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యం లోని అనుబంధ సంస్థ. ఎంఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఎల్ఇడి వీడియో డిస్‌ప్లేలు, హై-ఎండ్ ఎలక్ట్రానిక్, టెలికమ్యూనకేషన్ పరికరాల రూపకల్పన, అభివృద్ధి తయారీలో 1988 నుండి టెలికాం సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో గ్లోబల్ లీడర్. ఐఎస్ఓ 9001:2008 ఐఎస్ఓ 14001:2004 సర్టిఫైడ్ కంపెనీ, ఇది ఎల్ఇడి వీడియో, గ్రాఫిక్స్, టెక్స్ట్ డిస్‌ప్లేలు, ఎల్ఇడీ లైటింగ్ సొల్యూషన్స్, ఎంబెడెడ్, సిస్టమ్ టెలికాం సాఫ్ట్‌వేర్, కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల యొక్క డైనమిక్ రంగాలలో బలమైన ఉనికిని కలిగి ఉంది. ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తులు, ఎల్ఇడి వీడియో డిస్‌ప్లేలు (ఇండోర్,అవుట్‌డోర్ మొబైల్), క్రీడా స్టేడియాలు, రవాణా కేంద్రాలు, డిజిటల్ థియేటర్‌లు, థీమ్ పార్కులు, ప్రకటనలు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లేలకు అంతర్భాగంగా మారాయి. భారతదేశం యొక్క అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటి నగరాలలో ఒకటైన హైదరాబాద్ లో ప్రధాన కార్యాలయం కలిగి ఉంది, ఎంఐసి భారతదేశంలోని అన్ని ప్రధాన మెట్రోపాలిటన్ ప్రాంతాలలో మార్కెటింగ్, విక్రయాలు సేవా మద్దతు కేంద్రాల యొక్క విస్తారమైన నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా ఉనికిని కలిగి ఉంది. కంపెనీ తన కార్యకలాపాలను అంతర్జాతీయ మార్కెట్లకు కూడా విస్తరిస్తోంది.ఎల్ఇడి డిస్ ప్లే లు,టెలికాం సాఫ్ట్‌వేర్, ఐటి సేవలు కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులలో విస్తృత శ్రేణి ఉత్పత్తులు మరియు సేవలను అభివృద్ధి చేయడంలో అమలు చేయడంలో ఎంఐసి అగ్రగామిగా ఉంది. దాని అనేక విజయాలలో, ఎంఐసి దాని దేశీయ టెలికాం పరికరాలు, డిజిటల్ లూప్ క్యారియర్ కోసం టెక్ ఆమోదం పొందిన మొదటి కంపెనీ. 1994లో ఎగుమతి మార్కెట్‌లోకి ప్రవేశించి, 2005లో ఆన్-షోర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కాంట్రాక్టులను ప్రారంభించినప్పటి నుండి,ఎంఐసి యొక్క విజయాలు దాని నైపుణ్యం ,లోతైన మార్కెట్ పరిజ్ఞానం ఆవిష్కరణ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తాయి.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ డిపిఎం సాగర్

జవహర్‌నగర్, మేజర్‌న్యూస్‌ః పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ డిపిఎం సాగర్ అన్నారు. మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని బాలాజీనగర్‌లోని పాఠశాలల్లో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...బాలింతలు, గర్భిణులు పోషకాహారాన్ని తీసుకోవడం వల్ల తమ పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వొచ్చన్నారు. తల్లులు, బాలికలు, అంగన్వాడి వర్కర్లకు పోషకాహారంపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో టిఎంఓ లావణ్య, వైఎంఎస్ రెహనా, బిందు కిర్తి, భవాని, శైలజ, , సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్టూన్ల పోటీలు



డా.కేవీరమణాచారి ఆశీస్సులతో ,గుదిబండి వెంకటరెడ్డి జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్,హాస్యానందం ల సంయుక్త ఆధ్వర్యంలో కార్టూన్స్ పోటీ నిర్వహిస్తున్నారు. కార్టూనిస్టుల ను ప్రోత్సహించేందుకే ఈ పోటీలను ప్రతిసంవత్సరం నిర్వహిస్తున్నామని గుదిబండి వెంకటరెడ్డి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. రూ. 3వేల చొప్పున 10బహుమతులు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకోసం 98498 82783 నెంబర్‌కు సంప్రదించాలని గుదిబండి పేర్కొన్నారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్‌ను ఘన సన్మానం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన టి.జి.ఓ. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సభ్యులుకల్సి ప్రత్యేకంగా ఎం.బి. కృష్ణా యాదవ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు.

## వేడుకలు



లైబ్రరీ చిక్కడపల్లి లో వినాయక పూజలు ఘనంగా జరిగాయి. సంస్థ కార్యదర్శి పీ.పద్మజ తో పాటు ఉద్యోగులు...కృష్ణారెడ్డి అవినాష్ శాస్త్రి రామ్ మోహన్ వెంకటేశ్వర్ రెడ్డి వెంకటేష్ యాదవ్ ఉమా పాల్గొన్నారు.అశోక్ ఈ వేడుకలను సమన్వయము చేసాడు.:ముషీరాబాద్ మేజర్ న్యూస్

## మార్కెట్‌లోకి టీవీఎస్ జూపిటర్ 110




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనాల సెగ్మెంట్‌లో తనదైన ముద్ర వేసుకున్న టీవీఎస్ సంస్థ నగర మార్కెట్లోకి జూపిటర్ 110 ను తీసుకువచ్చింది. సోమాజిగూడలోని అంజలి టీవీఎస్ షో రూమ్ లో సరికొత్త ఫీచర్స్ తో తీసుకువచ్చిన వాహనాలను సంస్థ ఎండి ఆంజనేయులు, టీవీఎస్ క్రెడిట్ హెడ్ మురళి, హైదరాబాద్ సేల్స్ టీ ఎం సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన తరం ఇంజన్, ఫస్ట్ ఇన్ సెగ్మెంట్ ఫీచర్లు ఇందులో ఉన్నాయని అన్నారు. నేటితరం యువతి యువకులతో పాటు అన్ని వర్గాల వారికి నచ్చేలా వాహనాన్ని రూపొందించినట్లు చెప్పారు. 2.0 టెక్నాలజీతో రూపొందించిన వాహనము మంచి మైలేజ్ సైతం ఇస్తుందని చెప్పారు. అన్ని వర్గాల వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించినట్లు చెప్పారు. ఆస్తిగల వినియోదారులు సోమాజిగూడలోని అంజలి టీవీఎస్ లో సంప్రదించాలని కోరారు

## డా. చింతల రాకేశ్ భవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారం



ఎల్‌బి నగర్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని 2024 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారం ను ఎల్ బీ నగర్ స్థానిక ఆర్ టీ సీ కాలనీ జాయింట్ సెక్రటరీ ,కవి, రచయిత ,గాయకులు, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేశ్ భవానికి తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ సలహాదారు కేశవరావు,ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి,ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరాం, అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఏవీఎం రెడ్డి, కూర రఘోత్తం రెడ్డి ,విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వేంకటేశం,కళాశాల విద్యాశాఖ కమీషనర్ దేవసేన,పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి గార్లు బహుకరించారు. ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ ఈ పురస్కారం నకు ఎంపిక చేసిన సెలెక్షన్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. రాకేశ్ భవాని తెలుగు భాషా సాహిత్యాలకు సంబంధించి వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పత్ర సమర్పణలు చేశారు."తెలుగు సినీ గేయ సాహిత్యం సమకాలీన సమాజ చిత్రణ (1960–70)" అన్న అంశంపై ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖ నుండి 2020లో డాక్టరేట్ ను పొందడం జరిగింది.తెలంగాణ జేఆర్‌ఎఫ్ స్కాలర్ల సంఘం(టీజేఆర్‌ఎఫ్‌ఎస్‌ఏ)ను స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. వీరు ప్రముఖ జానపద సాహిత్య పరిశోధకులు మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ చింతల యాదయ్య గారి కుమారుడు.ప్రతిష్టాత్మక "తానా" వారి ఆధ్వర్యంలో 21 దేశాలు పాల్గొన్న " ప్రపంచ మహా కవిసమ్మేళనం 21"లో భారతదేశం ప్రతినిధిగా నుండి నైజీరియా తెలుగు సంఘం తరపున పాల్గొని ప్రశంసలు పొందారు. తెలుగు భాషా చైతన్య సమితి మరియు తెలంగాణ రచయితల సంఘం లచే 2022 కాళోజీ విశిష్ట పురస్కారం ను , జాతీయస్థాయిలో ఉత్తమ జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులకు అందజేసే ప్రతిష్టాత్మకమైన " క్రిశా ఫౌండేషన్ " ముంబాయి వారి 2022 "కరంవీర" పురస్కారం అందుకున్నారు.డా.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఇచ్చే "దళితరత్న2021" పురస్కారాన్ని సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ యోగితారానా మరియు గోరటి వెంకన్న గార్లచే స్వీకరించడం జరిగింది. మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ,గాంధీ జ్ఞాన ప్రతిస్టాన్ సంస్థ వారిచే తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి మరియు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి గార్లచే" విద్యాసేవారత్న2021" పురస్కారం పొందడం జరిగింది. అంతర్జాతీయ సంస్థ అయిన హొలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ వారిచే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎంపవర్మెంట్ పురస్కారం 2022సంవత్సరానికి గాను ను విద్యారంగంలో చేసిన కృషికి గాను అందుకున్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 2023 సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే జిల్లాస్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారంను పొందారు. జాతీయ సేవాపథక రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం అధికారిగా ,కేంద్ర ప్రభుత్వం వారిచే కోవిడ్ సమయంలో జిల్లా నోడల్ అధికారిగా నియమించబడి కోవిడ్ వారియర్ గా పనిచేసి అధికారుల ప్రశంసలు పొందారు. రంగారెడ్డి జిల్లా నెహ్రూయువ కేంద్ర కమిటీలో సలహా సభ్యునిగా,రంగారెడ్డి జిల్లా స్వీప్ కో ఆర్డినేటర్ గా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా రాకేశ్ భవానిని పలువురు కాలనీ వాసులు అభినందించారు.

## మండలి చైర్మన్,అసెంబ్లీ సెక్రటరీలను కలిసిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : పీఏసీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ బుధవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని,అసెంబ్లీ సెక్రటరీ డా. నరసింహచార్యులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలవతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,రామ రాజు ,పృథ్వి గాంధీ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపుకోండి : నందికంటి శ్రీధర్



మౌలాలి, మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నేత , ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ గణనాధుడి మండపాలను సందర్శించారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఎస్ పీ నగర్ లో శ్రీ చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు, ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఉత్సవ నిర్వాహ కులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల నుద్దేశించి నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ.. విఘ్నాధిపతి ఆ విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, బాలస్వామి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి పేరు పెట్టుకుని అన్ని అబద్ధాలే...

▶▶ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ▶▶ కాంగ్రెస్‌లో చేరలేదనడం సిగ్గుచేటు ▶▶ రేవంత్ రెడ్డి నివాసం దేవాలయం కాదు... ఆయన పూజారి కాదు...! ▶▶ ప్రజలు అమాయకులనుకోవడం తెలివి తక్కువ తనం ▶▶ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీకి చెందిన వ్యక్తి...? ▶▶ ఓసారి కాంగ్రెస్... మరో సారి బిఆర్ఎస్ ▶▶ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని చిల్లర రాజకీయాలు..



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ రంగులు మార్చే ఊసరవెల్లిలా ఎప్పటికప్పుడు పార్టీలు మారుస్తూ నమ్ముకున్న నాయకులను, కార్యకర్తలను మోసం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు విమర్శించారు. వివేకానంద నగర్ డివిజన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీ తాను పార్టీ కండువా కప్పుకోలేదనడం సిగ్గుచేటని, ప్రజలు అమాయకులు అనుకోవడం మీ అవివేకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ద్వారా తాను దేవాలయపు కండువా కప్పుకు న్నానని అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం దేవాలయమా...? కండువా కప్పడానికి ఆయన పూజారా...? అని వ్యంగంగా ప్రశ్నించారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గ ప్రజల అండదండలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అరికెపూడి గాంధీ పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన కొంత కాలంలోనే ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిఆర్ఎస్ లో చేరి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు. తన స్వలాభం కోసం పార్టీలు మారుతూ నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. నమ్ముకున్న నాయకులను, కార్యకర్తలను, ప్రజలను మోసం చేయడంలో గాంధీ పేరు పెట్టుకున్న అరికెపూడి ముందు వరుసలో ఉంటారనడంలో సందేహం లేదన్నారు.తాను ఏ పార్టీలో లేనని ప్రతిపక్ష హోదాలో ఉన్నానని ఓ పక్క చెబుతూనే... కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు పొందుతుంటే ప్రజలకు మీ నిజస్వరూపం ఏమిటో అర్థమవుతుం దన్నారు. బిఆర్ఎస్ నాయకులు హైకోర్టులో వేసిన పిల్ కు భయపడి ప్రతిపక్షంలోనే ఉన్నానని ఓ మీడియా సమావేశంలో నమ్మబలకడం ఎంతవరకు సమంజసమని ఎద్దేవ చేశారు. మీ స్వలాభం కోసం ఎన్ని రంగులు మార్చిన నియోజకవర్గ ప్రజలు అమాయకులు కాదని తగిన సమయంలో, తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన అరికెపూడి గాంధీని హెచ్చరించారు.

## సారిపల్లి నాటక పోటీలు ప్రారంభం



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :డాక్టర్.అక్కినేని నాగేశ్వర రావు నాటక కళా పరిషత్ ఆధ్వర్యంలో7 నాటకాల ప్రదర్శనలురవీంద్ర భారతిలో ప్రారంభం అయ్యాయి. అక్కినేని శత జయంతిని పురస్కరించుకుని ఈ పోటీలు జరుగుతున్నాయి.సారిపల్లి కొండల రావు ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.ప్రారంభ కార్య క్రమం లో సారిపల్లి తో పాటు డాక్టర్ మామిడి హరికృష్ణ డాక్టర్ కీవీ కృష్ణ కుమారి డాక్టర్ ప్రసన్న రాణి పాల్గొన్నారు.యువ కళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీ నారాయణ ఈ కార్య క్రమాన్ని సమన్వయము చేశారు.ఈ వేడుకను యువకళావాహిని నిర్వహిస్తుంది.30వ ఉభయ తెలుగు రాష్ట్రా స్థాయి ఆహ్వాన నాటక పోటీలు– 2024 మూడు రోజుల పాటు జరుగుతాయి.13న సినీ నటుడు సుమన్ కు అక్కినేని పురస్కారాన్ని ప్రధానం చేస్తారు.నాటక విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుంది.ప్రదర్శించిన ప్రతి నాటకానికి 18 వేలు పారితోషకం అందిస్తున్నారు.మలి సంధ్యబీ హక్కు బీసాహితీ సూక్తం – నాటకాలను తొలి రోజు ప్రదర్శించారు.రచయిత : దర్శకులకు చెరి వెయ్యి రూపాయల పారితోషికం అందించారు.

## ఎస్.ఎన్.డి.పి నాలా పనులలో వేగం పెంచండి - కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలో పద్మనగర్ కాలనీ, న్యూ పద్మనగర్ కాలనీ వెంకటేశ్వర హాస్పిటల్ నుండి వంగ శంకరమ్మ గార్డెన్స్ వరకు జరిగుతున్న ఎస్.ఎన్.డి.పి నాలా పనులను బుధవారం కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ఎస్.ఎన్.డి.పి ఈ.ఈ కృష్ణయ్య, డి.ఈ వెంకట్ కిరణ్ రెడ్డి, ఏ.ఈ సతీష్ మరియు కాలనీ వాసులతో కలిసి గతం లో నిలిచిపోయిన నాలా పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదనీటిని ఇన్నర్ రింగ్ రోడ్డు మంద మల్లమ్మ ఫంక్షన్ హాల్ నుండి సాగర్ రింగ్ రోడ్డు, ఎల్బీనగర్ చౌరస్తా నుండి కామినేని హాస్పిటల్, నగోల్ మీదుగా మూసి నదిలోకి ఇన్నర్ రింగ్ రోడ్డు వెంబడి ఒక ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ టన్నల్ ని వెంటనే ఏర్పాటు చేసి వరదనీటిని రింగ్ రోడ్డు వెంట మూసిలోకి మళ్లించాలని ఇట్టి పనులు పూర్తి అయితే వరద నీటి నుండి పూర్తి విముక్తి లభిస్తుందని తెలిపారు. ఇప్పటికే పూర్తిచేసిన ఎస్.ఎన్.డి.పి నాలకు ఇరువైపులా సి.సి రోడ్డు ను కూడా వెంటనే వెయ్యాలన్నారు. సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే పనులు ప్రారంభించారు. అధికారులు వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఒకరికొకరు సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, శ్రీరామ్ బిజెపి సీనియర్ నాయకులు లింగల దశరథ్ గౌడ్, శ్రీకాంత్, న్యూ పద్మనగర్ కాలనీ అధ్యక్షులు అల్లంపల్లి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీ వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కాలనీ సభ్యులు యాదయ్య, బలరాం, అమర్నాథ్, ఆంజనేయులు, శ్రవణ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్, నాగబండి నాగేష్, పద్మనగర్ కాలనీ సభ్యులు ముత్యాల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో రేవ్ పార్టీని భగ్నం చేసిన పోలీసులు

- గెస్ట్ హౌస్‌లో పార్టీ ఏర్పాటు చేసిన టెకీ
- టెకీలతో పాటు సినీ రంగానికి చెందిన వారు
- పోలీసుల అదుపులో 18 మంది యువతీ యువకులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీని ఎస్ఓటీ పోలీసులు భగ్నం చేశారు. వారి నుంచి గంజాయి ప్యాకెట్స్, ఈ సిగరేట్, మద్యం స్వాధీనం చేసుకున్నారు. రేవ్ పార్టీ దగ్గర దొరికిన వారిని మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు గచ్చిబౌలి పోలీసులు. ఈ సందర్భంగా సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. టీఎన్జీఓ కాలనీలో ఓ అపార్ట్మెంట్ లో పుట్టినరోజు పార్టీలో ఎస్ఓటీ పోలీసులు గంజాయి పట్టుకున్నారు అని తెలిపారు. మొత్తం 18 మంది ఉన్నారు.. అందులో 12 మంది యువకులు, ఆరుగురు అమ్మాయిలు ఉన్నారని చెప్పారు. ఇందులో స్టూడెంట్స్ ఎవరూ లేరు.. అంతా మ్యుచువల్ ఫ్రెండ్స్.. మద్యంతో పాటు గంజాయి సేవిస్తూ బర్త్ డే వేడుకలు చేసుకుందాం అనుకున్నారు.. ఇక్కడ 40 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. ఇక, 18 మందిని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు తమకు అప్పగించారని సీఐ ఆంజనేయులు తెలిపారు. డ్రగ్ డిటెక్షన్ టెస్ట్ చేయగా.. ప్రదీప్, చరణ్, వరుణ్ అనే ముగ్గురు యువకులకు పాజిటివ్ వచ్చింది.. వరుణ్ అనే యువకుడు గంజాయి కొనుగోలు చేశాడు.. సాయి ఆదిత్య అనే యువకుడిది బర్త్ డే.. అమ్మాయిల్లో ఇద్దరు జూనియర్ ఆర్టిస్టులం అని చెప్తున్నారు.. యువకుల్లో ఇద్దరు రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగులు.. మిగతా వాళ్ళు ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నారు అని గచ్చిబౌలి సీఐ ఆంజనేయులు వెల్లడించారు.

# చురుగ్గా కొనసాగుతున్న ఫలక్‌నుమా మెట్రో రైల్ భూ సేకరణ సర్వే పనులు

## భూ యాజమానులతో రెండు సార్లు సమావేశం అయిన హైదరాబాద్ మెట్రో ఎయిర్‌పోర్ట్ భూ సేకరణ అధికారులు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాతబస్తీ ప్రజలకుకూడా మెట్రో రైలు సౌలభ్యంను కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గత కొన్ని నెలల క్రితం చాంద్రాయణ్‌గుట్ట ప్రాంతంలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన విషయం నగరవాసులకు తెలిసిందే. అయితే ఈ మెట్రో రైలు మార్గం నిర్మాణంకోసం ప్రత్యేకంగా భూ యాజమానులనుంచి తగిన స్థలాన్ని సేకరించాల్సి ఉండడంతో, హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ తరపున భూ సేకరణ తరపున డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ తహసిల్దార్లు మహ్మద్ మన్సూర్ అలీ, సయ్యద్ అబ్దుల్ ఇర్షాద్,సీనియర్ అసిస్టెంట్ నసీరుద్దీన్‌తోపాటు మెట్రో రైల్ అధికారులుకల్సి దారుషిఫా చౌరస్తానుంచి వయా మీరాలం మండీ,హరిబౌలి,చంద్రాయణ్‌గుట్టవరకుగల ప్రధాన రోడ్డు మార్గంలోగల ఇళ్ళ యాజమానులకు,దుకాణాల యాజమానులకు ఆగస్టు నెలనుంచి ప్రత్యేకంగా నోటీసులను అందజేశారు. మొత్తం 400 మంది భూ యాజమానులకు తగిన నోటీసులు అందజేసినట్లు తెలిసింది. అయితే మెట్రో రైలు మార్గం నిర్మాణంలో స్థలాలను కోల్పోతున్న భూ యాజమానులతో ఆగస్టు నెలలో ఒకసారి,సెప్టెంబర్ నెలలో మరోసారి మెట్రో రైలు అధికారులు ప్రత్యేకంగా స్థలాలకు నష్ట పరిహారం ఏంతమేరకు చెల్లించే విషయంపై ప్రత్యేకంగా "నోగోషియేషన్ కమిటీ మీటింగ్"ను ఏర్పాటుచేసి,భూ యాజమానులనుంచి తగిన అభిప్రాయాలను సేకరిస్తున్నారు. మొత్తానికి మెట్రో రైలు నిర్మాణం భూ సేకరణ ప్రక్రియ పనులు 50శాతం మేరకు పూర్తి అయినట్లు తెలిసింది. ప్రధాన రోడ్డు మార్గంలోనున్న ఇళ్ళు,దుకాణాల యాజమానులకు రోడ్డు వెడల్పులో ఉన్న కొంత మేరకు స్థలం పోతే,తమ జీవనోపాధి ఏట్లా అంటూ సంబంధిత అధికారులను భూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. భూ నిర్వాసితలకు మెట్రో రైలు అధికారులు అందజేసే, నష్ట పరిహారం అధికంగా ఇస్తేనే, తాము మెట్రో రైలు నిర్మాణానికి స్థలాలు ఇస్తామని, ఆలా కాకుండా నామమాత్రంగా నష్ట పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటే తాముమాత్రం వ్యతిరేకిస్తామంటున్నారు. అయితే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం,మెట్రో రైలు ఉన్నతాధికారులు సమన్వయంగా వ్యవహరించి, భూ నిర్వాసితులకు ఏలాంటి నష్టం వాటిల్లకుండా సమన్యాయం చేయవల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం,మెట్రో రైలు అధికారులు ఏలా స్పందిస్తారో కొంతమేరకు వేచిచూడవల్సిందే.!

# గణేష్ శోభయాత్రలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగవద్దు

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గణేష్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం జరిగే ప్రదేశాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట జోనల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం అడిషనల్, జోనల్ కమిషనర్లు, ఇతర విభాగాల అధికారులతో కమిషనర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... గణేష్ నిమజ్జనం ఉన్న నేపథ్యంలో శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో రోడ్డుపై పడిన చెత్త ,ఇతర వ్యర్థాలు వెను వెంటనే తొలగించేందుకు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే అదనంగా శానిటేషన్ కార్మికులను ఏర్పాటు చేసి రోడ్లు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డార్క్ స్పాట్స్ లేకుండా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనం పురస్కరించుకొని శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్లపై పాట్ హోల్స్ పూడ్చాలని ఆదేశించారు. అంతే కాకుండా ట్రీ ప్రూనింగ్ కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, అధికారులను ఆదేశించారు.మండపం నుండి నిమజ్జనం శోభాయాత్ర మార్గంలో చెట్లు, విద్యుత్ వ్రేలాడే వైర్లు, డార్క్ ప్లేస్, పాట్ హోల్స్ గుర్తించి వెను వెంటనే తగు చర్యలు చేపట్టాలని, స్థానిక అధికారులతో కమిటీ వేసుకొని చర్యలు తీసుకునే విధంగా చూడాలన్నారు. తీసుకున్న చర్యలపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. విద్యుత్, యు.బి.డి, ఏ ఈ లు, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్లకు ఆదేశించారు.



కాప్రా,మేజర్ న్యూస్..వినాయక ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ శివాలయం,తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుల మండపాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీల సంఘాల ప్రతినిధులు మల్లేష్ గౌడ్, అమరేందర్ బాబు,నాయకులు జంపాల్ రెడ్డి,పూస రమేష్,మహేష్,అమర్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సి.యం. సాయి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సి.యం. సాయి ఫ్రెండ్స్ అసోసియేషన్ గణేష్ మండపంలో ఘనంగా పూజా కార్యక్రమం. ఈ కార్యక్రమంలో కన్నా, సురేందర్, ప్రశాంత్, ఎయిర్ పోర్ట్ శ్రీను అన్న, ప్రసాద్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులోని కేరళ వాసులకు ఓనమ్ కిట్లు పంపిణీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఓణం దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ. ఇది మలయాళీ కాలగణనములో మొదటి నెల అయిన చింగంలో (ఆగష్టుసెప్టెంబర్) వస్తుంది. ఈ పండుగ మహాబలి ఆ ప్రాంతమునకు తిరిగి రావటాన్ని సూచిస్తుంది. శ్రవణా నక్షత్రమును మలయాళమున తిరువోణము అంటారు. సింహ మాసంలో వచ్చే శ్రవణా నక్షత్రయుక్త దినమును ఓణం లేక తిరువోణం పేరిట జరుపుకొందురు. ఈ పండుగ పది రోజుల పాటు కొనసాగుతుంది. ఇది కేరళ యొక్క ఆచారములు, సంప్రదాయములు వంటి వంటి అనేక అంశములతో ముడిపడి ఉంది. ఈ సందర్భంగా బాలానగర్ ప్రాంతంలో లోకా కేరళ సభ సభ్యులు కన్నత్ సురేంద్రన్ నాయర్ మరియు బీసీఆర్ నాయర్లు ఓనమ్ కిట్లు పంపిణీ చేశారు

# మీ షో ఈ - కామర్స్ పండుగ సూచి విడుదల

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : భారతదేశవు ఏకైక నిజమైన ఈ-కామర్స్ మార్కెట్ప్లేస్ అయిన మీషో ఈ రోజు తన ఈ-కామర్స్ పండుగ సూచన 2024ని విడుదల చేసింది. పండుగ సీజన్కు ముందు, ఈ సూచన విక్రేత సంసిద్ధత యొక్క వివరణాత్మక విశ్లేషణ మరియు రాబోయే పండుగ సీజన్లో వినియోగదారులు ఎలా షాపింగ్ చేయాలనే దాని గురించి అంతర్దృష్టులను అందిస్తుంది. సమగ్ర నివేదిక ఆన్లైన్ పండుగ షాపర్ల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలను మరియు ఈ పండుగ సీజన్లో తమ అవకాశాలను విస్తరించడానికి ఇ-కామర్స్ విక్రేతలు అనుసరించిన వ్యూహాలను పరిశీలిస్తుందన్నారు. మీషో బిజినెస్ జనరల్ మేనేజర్ మేఘా అగర్వాల్ మాట్లాడుతూ, మేము పండుగల సీజన్ను సమీపిస్తున్నందున, మీషో యొక్క ఈ-కామర్స్ పండుగ సూచన 2024 వినియోగదారు మరియు విక్రేత డైనమిక్లను మార్చే శక్తివంతమైన ప్రకృతి దృశ్యాన్ని వెల్లడిస్తుంది. మా వినియోగదారులలో ఎక్కువ మంది తమ ఆన్లైన్ వ్యయాన్ని పెంచుకోవాలని చూస్తున్నప్పటికీ, సోషల్ మీడియా షాపింగ్ను ఎలా రూపుదిద్దుకుంటుందనేది ఆకర్షణీయంగా ఉంది-మా వినియోగదారులలో సగం మంది ఇప్పుడు ఉత్పత్తి సిఫార్సుల కోసం ఇన్ఫ్లుయెన్సర్ల వైపు మొగ్గు చూపుతున్నారు, కొనుగోలు నిర్ణయాలను నడపడంలో వారి ముఖ్యమైన పాత్రను హైలైట్ చేస్తున్నారు. ఇ-కామర్స్కు ఎక్కువగా కొత్తగా వస్తున్న మా అమ్మకందారులకు, ఆవిష్కరణ చాలా కీలకం. విక్రేతలు కొత్త వర్గాలలోకి ప్రవేశిస్తున్నారు మరియు వినూత్న ఉత్పత్తులను ప్రారంభిస్తున్నారు, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల డిమాండ్లను తీర్చడానికి వారి వ్యూహాత్మక వృష్ను ప్రతిబింబిస్తుంది. మీషోలో, ఈ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మరియు భారతదేశం అంతటా మిలియన్ల మంది వినియోగదారులకు పండుగ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మేము సంతోషిస్తున్నాము.

# ఘనంగా జరిగిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ

## జిల్లాల అధ్యక్ష-కార్యదర్శుల సమావేశం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి గృహకల్పలోని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గం-జిల్లాల అధ్యక్ష,కార్యదర్శుల ప్రత్యేక సమావేశం బుధవారం మధ్యాహ్నం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్,రాష్ట్ర సహా అధ్యక్షులు  ఎల్. దాస్య నాయక్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హాసన్,కోశాధికారి కె. ధన్‌రాజ్‌లు సభ వేదికమీద ఆశీనులయి ప్రసంగించారు. ఈ కార్యవర్గ సమావేశంలో ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేసే నాల్గవ తరగతి ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రానికి తీసుకురావడం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిని కోరుతూ తగిన తీర్మానం చేశారు. విజయ దశమి పండుగ కానుకగా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గారు పెండింగ్ డి.ఏ.లను ఇవ్వాలంటూ తగిన తీర్మానం చేశారు. ప్రారంభంలో రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు సంఘం ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన తోటి ఉద్యోగులు ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ కావడంతో,అక్కడ తమ ఉద్యోగులు పడరానిపాట్లు పడుతున్నారని,వారిని తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారు మానవతాధృకృథంతో స్పందించి, తమ తోటి ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రానికి రప్పించి,నాల్గవ తరగతి ఉద్యోగుల ఆదరణను చూరగొనాలన్నారు. ప్రతి కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని, తమ తోటి ఉద్యోగులకు ఉన్నతాధికారులు అప్పగించిన విధులను తు.చ. తప్పకుండ నిర్వహించి, వారి ఆదరణను చూరగొంటున్నప్పటికి, తమ ఉద్యోగులుమాత్రం గత 10ఏళ్లుగా ఇంకా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే విధులు నిర్వహిస్తుండంతో,వారిమీద ఆధారపడిన కుటుంబీకుల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పలుమార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కుటుంబీకులు సంఘం కార్యాలయానికివచ్చి, వారు పడుతున్న కష్టాలు,కన్నీళ్ళ గురించి వివరించి, కన్నీళ్ళ పర్యంతం అవుతున్నారని,వారికి తమవంతు బాధ్యతగా కొండంత ధైర్యాన్ని నింపి,వారికి




సర్దిచెబుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారు ప్రత్యేకంగా తగిన చొరవ తీసుకుని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులను తిరిగి తెలంగాణ రాష్ట్రానికి రప్పించేందుకు కృషి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ డి.ఏ.ను దసరా పండుగ కానుకగా అందజేస్తే, ఉద్యోగులందరు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటారని వారు చెప్పారు.  ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు,33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు, నగర అధ్యక్షులు,కార్యదర్శి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరికి మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. .

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జవహర్‌నగర్ అధ్యక్షులుగా పిన్నోజు సుధాకర్‌చారి

## రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటి ఎన్నిక




జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన అధ్యక్షులుగా పిన్నోజు సుధాకర్‌చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు బుదవారం రాష్ట్ర కార్యలయంలో రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా ఆనందాస్ ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా కూటికంటి వెంకటేష్‌గౌడ్, కోశాధికారిగా బిర్రు ఎల్లస్వామి, కోఆర్డినేటర్‌గా గండి రాంచందర్ ఉపాధ్యక్షులుగా మూల సోమయ్యగౌడ్, తాంద్ర జలందర్, పంతంగి సిద్దులుయాదవ్, పాము భాస్కర్‌నేత,వెంకట నర్శయ్య, కార్యదర్శులుగా నర్ర మహేష్, మహ్మద్ ఖాసీం, ఎఆర్ సంతోష్, పోలాస సాయి, కడారి గణేష్, పోలాస అశోక్, జి రవిలు ఎన్నికైయ్యారు.  ఈసందర్బంగా రాష్ట్ర, జిల్లా కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.

# అరుంధతినగర్‌లో సమస్యలు పరిష్కంచాలంటూ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన విక్రం



జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః 16వ డివిజన్‌లోని అరుందతినగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేక మురుగు రోడ్‌పై పారుతుండడంతో గత కొన్ని రోజులుగా ప్రజలు డెంగ్యూ, మలేరియా బారినపడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేరని అంబేద్కర్ యువజన అసోసియేషన్ అధ్యక్షులు విక్రం ఆరోపించారు. అరుందతినగర్‌లోని సమస్యలను పరిష్కారించాలని కోరుతూ బుదవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కుక్కల బెడద తీవ్రంగా ఉందని, తరుచు కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో, ప్రాంగణ ంలో ఇసుక, బురద పేరుకపోవడంతో  విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కమిషనర్‌కు తెలియజేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బురదను తొలగించి నడుచుకుంటు వెళ్లేందుకు ఇటుకలను వేశామన్నారు. వెంటనే పాఠశాల రోడ్ సమస్యను పరిష్కరించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, బబ్లు, నరేష్, కృష్ణ, చిట్టు తదితరులు పాల్గొన్నారు.

# బాలనాగమ్మ జానపద పద్యనాటకం ప్రదర్శన



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలంగాణ ప్రభుత్వం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో శ్రీశివశక్తికల్చరల్ అసోసియేషన్ నిర్వహణలో  శ్రీభారతాంబ కళానికేతన్  బాలనాగమ్మ జానపద పద్య రమ్యగ్రౌండ్స్,కేపీహెచ్‌బీ కాలనీలో నాటకాన్ని ప్రదర్శించారు. వినాయక చవితి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. మాయలప కీర్-యం.అర్జున్‌రావు, కార్యవర్ధి-యస్‌వై చౌదరి, బాలనాగమ్మ-ఆర్.నిర్మలదేవి, సంగు-యం.అశ్విని ఈ నాటకంలో నటీనటులు. జి.మధుసూదన్‌రావు యం.లక్ష్మణాచారి, డి.జయరాం, యస్ .గురునాథాచారి, శాంతిలు ఈ నాటకంలో పాత్రలు ధరించారు.కే.వినాయకరాజు, ప్రసాద్,రమేష్, పరమేశ్వర్, -సహకరించారు. కట్టానర్సింగ్‌రావు-శివశ క్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు, దర్శకత్వం-యం.అర్జున్‌రావులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

## -గణేశుని ముందు ఆడి పాడిన చిన్నారులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: రాజీవ్‌నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. చిన్నారుల ఆట, పాటలతో మండప ప్రాంగణం హోరెత్తింది. ముఖ్యంగా వివిధ ఏజ్ గ్రూపుల వారిగా చిన్నారులు, బాల బాలికలు ప్రదర్శించిన సంగీత, నృత్య కార్యక్రమాలు ఔరా! అనిపించేలా చూపరులను అబ్బుర పర్చాయి. తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి వారు శభాష్ అనిపించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ వారు విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాలను నిర్వాహకులు కిలారి మనోహర్, రజని, జగన్, కిరణ్, రాజు తదితరులు పర్యవేక్షించారు.

## మధురానగర్ మహా గణపతికి ఘనంగా సామూహిక హారతి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ బి-బ్లాక్‌లో  శ్రీ నవయువ నాగ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వ మహాగణపతి సామూహిక హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, వంశీ, శరత్, ప్రదీప్, ధర్మారెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# మధురానగర్ ఇన్స్‌పెక్టర్‌ని కలిసిన వెంగ ళరావునగర్ కాలనీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి.శ్రీనివాస్ వర్మను వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సంఘం నేతలు బుధవారం కలిసారు. ఈ సందర్భంగా సీఐకి వారు పుష్పగుచ్చం అందజేసి  శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఇన్స్‌పెక్టర్‌తో  మాట్లాడుతూ తమ కాలనీలో గస్తీ (పెట్రోలింగ్)ని మరింత పెంచాలని కోరారు. ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ తప్పకుండా పెట్రోలింగ్‌ను ముమ్మరం చేస్తామని, శాంతి భద్రతల విషయంలో కాలనీ వాసులు, సంక్షేమ సంఘం నేతలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ వర్మను కలిసిన వారిలో వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పీహెచ్‌ఎన్ ప్రసాద్, ఎన్.అర్జున్, కోశాధికారి, జి.రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి ఎస్.ధనుంజయరెడ్డి, సభ్యులు సంజయరావు, తిరుమలేశ్, రవికుమార్ తదితరులున్నారు.

# బీసీల ఫీజు బకాయిలు రూ. 4 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉన్నత ,వృత్తి విద్య కోర్సులలో బీసీలను ప్రోత్సహించడానికి గత నాలుగు ఏళ్లుగా పేరుకుపోయిన రూ. 4000 కోట్ల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ యువజన సంఘం రాష్ట్ర సదస్సును అధ్యక్షులు జిల్లపల్లి అంజి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు సమన్వయ కర్తలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు భరత్ కుమార్, పగిళ్ల సతీష్, గుజ్జ సత్యం, మల్లేష్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు మరియు కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. కుల గణన చేసి స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని కోరారు. ప్రతి బీసీ కుటుంబానికి రూ. 20 లక్షలు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలుగా ఇవ్వాలని తెలిపారు. ఇంజనీ రింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ తదితర కోర్సులకు బీసీ విద్యార్థులకు పూర్తిగా రియంబర్స్మెంట్ ఫీజులు చెల్లించాలని వెల్లడించారు. బీసీల హాస్టల్లో గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వస్తువులు లేక ఇటీవల 36 మంది విద్యార్థులు చనిపోయారని, 8 వందల మంది అస్వస్థకు గురయ్యారని ఆవేదన చెందారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. గురుకులాలలో ఇటీవల ఏడు రోజులకు బదులు మూడు రోజులు మాత్రమే విద్యార్థులకు కోడిగుడ్డు పెడుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. 100 మంది ఉండాల్సిన రూములో 300 మంది విద్యార్థులు ఉంటున్నట్లు వాపోయారు. అధికారులు, మంత్రులు ప్రభుత్వ గురుకుల, బిసి వసతి గృహాలను సందర్శించి నెలలో ఒకరోజు అక్కడే నిద్రించేలా ముఖ్యమంత్రి చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 48 కుల సంఘాల అసోసియేషన్లు ,26 బీసీ అసోసియేషన్స్, 18 ఎంప్లాయిస్ అసోసియేషన్, 12 అన్ ఎంప్లాయిస్ అసోసియేషన్స్, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోమొబైల్ వాహనాలను తస్కరిస్తున్న ముగ్గురు ఘరానా

# నిందితులను అరెస్టు చేసిన బేగంపేట్ పోలీసులు

## సుమారు రూ.42 లక్షల విలువైన ద్విచక్రవాహనాల స్వాధీనం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జల్సాలకు బానిసై,పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను చాకచక్యంగా తస్కరించి, తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు ఘరానా నిందితులను బేగంపేట్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.42లక్షల విలువైన 59 బైక్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన రాయుడు చైతన్య సాయికుమార్ (33) ప్రధాన నిందితుడు. ఇదే జిల్లా గండుగుల్లపల్లికి చెందిన మధ్యాహ్నపు జగదీష్ (28),రిసీవర్, ఏ.పి. ప్రకాశం జిల్లా కందుకూర్ మండలంకు చెందిన కుంచాల హరికృష్ణ (25)రిసీవర్గా వ్యవహారిస్తున్నాడు. వీరంతా ఓ గ్యాంగ్గా ఏర్పడి,మెట్రో స్టేషన్లవద్ద పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను చాకచక్యంగా తస్కరిస్తుండేవారు. తస్కరించిన వాహనాలకు నకిలీ ఆర్.సి.లను సృష్టించి, బస్టాండ్,రైల్వే స్టేషన్లవద్ద అమాయకులకు తక్కువ ధరకు వాహనాలను అమ్మేవారు. ఏ-1మీద పలు పోలీస్ స్టేషన్లలో చోరీ కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు బేగంపేట్ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు సి.సి.టి.వి. ఫుటేజీతో ఆటోమొబైల్ ఘరనా దొంగలను తమ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని,ముగ్గురిని అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.42లక్షల విలువైన 59 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని,వారిని బుధవారం రిమాండ్కు తరలించినట్లు డి.సి.పి. రాశ్మి



పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. పి. ఆఓక్, బేగంపేట్ డివిజన్ ఏ.సి.పి. పి. గోపాలకృష్ణ మూర్తి, బేగంపేట్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రామయ్య,డి.ఐ. ఏ. మధుసూదన్రెడ్డి, ఎస్.ఐ. ఎన్. శ్రీరాములు,క్రైమ్ పోలీసులు పి. మహేష్, ఎం. సతీష్కుమార్,బి. హరీష్,ఎం. సాయికాంత్ పాల్గొన్నారు.

### ఇరు మతాల వారు ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి : డిసిపి కోటి రెడ్డి

ఆల్వాల్, మేజర్ న్యూస్ :అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఇరు వర్గాలవారు. గణేష్ నిమజ్జనం ఉత్సవం మిలద్ ఉల్ నబీ పండుగ సందర్భంగా అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,హిందూ సంఘాలు ముస్లిం మాత పెద్దలతో కలిసి బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ డీ. సి. పి. కోటి రెడ్డి గారు, పేట్ భాషీరాబాద్ ఎ. సి. పి. రాములు మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ లో భిన్నత్వం లో ఏకత్వం లాగా అన్ని మత పండుగలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని కోరడం జరిగింది. సర్వమత సమ్మేళనంతో రెండు పండుగలు జరుకొని పోలీస్ సిబ్బంది కి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బందితో పాటు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అల్వాల్ సర్కిల్ కన్వీనర్ తూప్రాన్ లక్ష్మణ్, మల్లికార్జున్ గౌడ్,మాచర్ల శ్రీనివాస్, గోపి, శ్రీనివాసరావు, ఉదయ్, మహేష్ రాజ్, ఆనంద్, రషీద్ ఖాన్ , రహమత్ ఖాన్ ఇషాక్ ఖాన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో ఎల్వోసీతో వైద్యసేవలు : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సీఎం సహాయ నిధి ఆపత్కాలంలో నిరుపేదలను ఆదుకుంటూ రోగుల్లో భరోసా నింపుతున్నదని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కు చెందిన ఎస్. సుధా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని నిజాంపేట బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాంభశివా రెడ్డి దృాఎష్టికి పార్టీ కార్యకర్తలు తీసుకురావడంతో చికిత్స కోసం వారిని ఆదుకోవలసిందిగా ఎమ్మెల్యే కె. పి.వివేకానందను ఆశ్రయించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి చికిత్స కోసం వారికి 1,00,000 ఎల్.ఓ.సి. ని సి.ఎం.ఆర్.ఎఫ్. నిధుల నుండి మంజూరు చెయ్యించి కుటుంబ సభ్యులుకు చేయూతనందించారు. మంజూరైన ఎల్.ఓ.సిని బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్ నిరుపేద కుటుంబ సభ్యులకు అందచేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పీఏసీ చైర్మన్గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ బుధవారం సీఎం రెడ్డిని సచివాలయంలో కలిశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే గాంధీ పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రెడ్డి కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గాంధీకి సూచించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పీఏసీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి,ఐటీ ,శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మియాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పృథ్వి గాంధీ తదితరులు ఉన్నారు.

## కోలన్ గోపాల్ రెడ్డికి మాతృ వియోగం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మాతృా ఎమూర్తి కోలన్ కాంతమ్మ కన్నుమూశారు. బుధవారం కోలన్ కాంతమ్మ అంతిమ యాత్ర భారీ జన సందోహంతో సాగింది. అనంతరం వారి అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ అంతిమ యాత్రలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, నిజాంపేట్ గ్రామస్తులు, ఆయా సామాజికవర్గ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని స్వర్గీయ కాంతమ్మకి అంతిమ కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఆల్వాల్, మచ్చ బొల్లారం డివిజన్లో 80లక్షల వ్యయంతో పార్కుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఆల్వాల్, మేజర్ న్యూస్ :ఆల్వాల్ సర్కిల్ 133, మచ్చబోల్లారం డివిజన్ లోని వెంకన్న కాలనీ, విజయ్ విహార్ ఎంక్లేవ్ లలో 80లక్షల వ్యయం తో పార్కుల అభివృాఎద్ధి పనులకు బుధవారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను తమ దృాఎష్టికి తీసుకు రావాలని కాలనీల సంక్షేమ సంఘీల ప్రతినిధులను కోరారు. తమ దృాఎష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల తో చర్చించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తున్నామని, డివిజన్ అభివృాఎద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ సర్కిల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎ. ఈ. రవళి,వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజు, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డినిమ్మ అశోక్ రెడ్డి, శ్రీ శైలం యాదవ్, బాలవంత రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కాలనీ వాసులు రాజి రెడ్డి, కృాష్ణ రెడ్డి, భవాని, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నేర్చుకోవడం ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలుగు భాషను నేర్చుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాలలో ఖాతాదారులతో బ్యాంకు వ్యవహారాలు సులభతరమవుతాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తద్వారా బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, ఉద్యోగుల తెలుగు భాషా శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవ సభను బుధవారం నిర్వహించారు. నగరంలో పని చేస్తున్న హిందీ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, అధికారులకు తెలుగు భాషలో ప్రావీణ్యత కోసం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ భగవంత్ రావ్ కావ్దే, ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి, కన్వీనర్ శృతికాంత్ భారతి, అధ్యాపకుడు నాగేశ్వరరావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ చంద్రమోహన్ మినోచా, జనరల్ మేనేజర్ గిరీష్ చంద్రజోషి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వివేకానంద్, జోనల్ చీఫ్ జనరల్ మేనేజర్ జోనల్ కారే భాస్కర్ రావ్, జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి తెలుగు భాష గొప్పదనం గురించి వివరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. హిందీ భాషా ప్రాంతాల నుండి నగరానికి వచ్చి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి, తెలుగు భాష అనర్గళంగా మాట్లాడేందుకు ఈ శిక్షణ కార్యక్రమం విశేషంగా దోహదపడుతుందని ఆకాంక్షించారు. హైదరాబాద్ ప్రచార హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ భగవంత్ రావు కావ్దే, ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లిలు మాట్లాడుతూ... 1935వ సంవత్సరంలో ఆవిర్భవించిన తమ సంస్థ లక్షల మందికి హిందీ భాషతో పాటు ప్రాంతీయ భాషలు నేర్పించిందన్ని గుర్తు చేశారు . అనేక వేల మందిని హిందీ టీచర్లుగా, లెక్టరర్లుగా తీర్చిదిద్ది ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించిన ఘనత తమ సంస్థకు దక్కుతుందని చెప్పారు . యూనియన్ బ్యాంకు ఇచ్చిన బాధ్యతలను సఫలీకృతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ బాధ్యతను అప్పగించడం పట్ల బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు రవికుమార్, ఎస్.దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ గ్రౌండ్ ను చిల్డ్రన్ ప్లేయింగ్ పార్క్‌గా సుందరీకరిస్తాం : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ చౌరస్తా వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని సుందరికరించి పిల్లల ఆటల పార్క్ గా అభివృద్ధి చేయడానికి జీహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ లోని ఓపెన్ గ్రౌండ్ ను అభివృద్ధి చేయడానికి ఒక కోటి రూపాయలు నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. అదేవిధంగా పార్కు సుందరికరణలో భాగంగా చుట్టూ ఫీనిసింగ్ వాల్, పిల్లలు ఆడుకోవడానికి పరికరాలు, వాకింగ్ ట్రాక్, పచ్చదనం యోగా చేసుకోవడానికి వీలుగా ఉంటూ కాలనీలోని చిన్నా పెద్దా అందరికి ఉపయోగపడేలా పార్కు సుందరికరణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.



కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, అంజయ్య యాదవ్, శామ్యూల్ పాస్టర్, మహేష్, షకీల్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో రక్త క్యాన్సర్‌లలో అత్యంత సాధారణం 'లింఫోమా'

**- నాన్ హాడ్జ్కిన్ లింఫోమాలో అత్యంత తీవ్రరూపం డిఫ్యూస్ లార్జ్ బీ-సెల్ లింఫోమా - ఏటా 25 వేల డీఎల్బీసీఎల్ కొత్త కేసులు**

**- ప్రాథమిక చికిత్స తర్వాత కూడా పునరావృతం - యశోద హాస్పిటల్స్ హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగం హెడ్ డాక్టర్ గణేష్ జైషేత్వార్**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:భారత్‌లో రక్త క్యాన్సర్‌లలో అత్యంత సాధారణమైన లింఫోమా కేసులు స్థిరంగా పెరుగుతున్నాయని, ఆధునిక చికిత్సా మార్గాలు చాలా అవసరమని యశోద హాస్పిటల్స్‌లో హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగం హెడ్ డాక్టర్ గణేష్ జైషేత్వార్ తెలిపారు. వరల్డ్ లింఫోమా డేను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని గ్రీన్ పార్క్ హొటల్లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్ హాడ్కిన్ లింఫోమా (ఎన్హెచ్ఎల్) అత్యంత తీవ్రరూపం డిఫ్యూజ్ లార్జ్ బి-సెల్ లింఫోమా (డీఎల్బీసీఎల్) ఒక్కటే దేశంలో ఏటా దాదాపు 25 వేల కొత్త కేసులకు కారణమవుతుందని చెప్పారు. ప్రాథమిక చికిత్స తర్వాత కూడా 40 శాతం మంది డీఎల్బీసీఎల్ రోగులలో వ్యాధి మళ్లీ పునరావృతం అవుతుందన్నారు. అయితే, ఈ ఇరవై ఏళ్లలో డీఎల్బీసీఎల్ ఫస్ట్ లైన్ చికిత్స మళ్లీ అందుబాటులోకి వచ్చిందన్నారు. దీనిని ఎఫ్డీఏ ఆమోదించిందన్నారు. దీంతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయన్నారు. ఈ ముందడుగు డీఎల్బీసీఎల్ నివారణలో కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. రోగులకు అత్యాధునిక చికిత్సను అందిస్తూ మెరుగైన ఫలితాలకు అవకాశం కల్పిస్తుందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన తక్కువగా ఉందన్నారు. ముందుగా గుర్తించడం, లక్షణాలు, ప్రాముఖ్యతపై ప్రజలకు జ్ఞానాన్ని పెంచడం చాలా అవసరమన్నారు. పోలాటుజుమాబ్ వంటి అధునాతన చికిత్సతో సకాలంలో చికిత్స చేయవచ్చన్నారు. ఇది భారతదేశంలో అందుబాటులో ఉన్న యాంటీబాడీ డ్రగ్ కంజుగేట్ పొలాటుజుమాబ్ వంటి వాటితో సహా చికిత్సలో సాధించిన పురోగతిని వివరిస్తుందని తెలిపారు. రోగి కోలుకోవడానికి అవసరమైన అత్యాధునిక చికిత్సలు ఉన్నాయన్నారు. డీఎల్బీసీఎల్ రక్త క్యాన్సర్‌కు చికిత్స చేయవచ్చని, నయం చేయవచ్చని తెలిపారు. అయితే, మరణాలు వ్యాధి మళ్లీ వచ్చే (రిలాప్స్/రిఫ్రాక్టరీ) రోగులలో ఉంటాయన్నారు. భారత్‌లో డీఎల్బీసీఎల్ రోగులు 30 నుంచి 40 శాతం మంది ఐదేళ్లపాటు జీవించలేరన్నారు. ఇది ప్రపంచ సగటుతో పోలిస్తే చాలా దారుణంగా ఉందన్నారు. రెండు దశాబ్దాలుగా గతంలో చికిత్స చేయని రోగుల ఫలితాలను మెరుగుపరచడంలో పరిమిత పురోగతి సాధించబడిందన్నారు. చాలా మంది రోగులు ప్రాథమిక చికిత్సకు ప్రతిస్పందిస్తున్నారన్నారు. పది మందిలో నలుగురు ప్రాథమిక చికిత్సకు ప్రతిస్పందించడం లేదన్నారు. ప్రారంభ చికిత్స తర్వాత రెండు సంవత్సరాలలోపు తిరిగి రావడం లేదన్నారు. రెండు దశాబ్దాలలో ఫస్ట్ టైమ్ డీఎల్బీసీఎల్ చికిత్సలో కొత్త ఔషధం పొలాటుజుమాబ్ అన్నారు. ఈ కొత్త ఔషధం పోలటుజూమాబ్‌ను కీమోతెరపీతో కలిపి ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇది డీఎల్బీసీఎల్ చికిత్సకు ఎఫ్‌డీఏ ఆమోదం పొందిన మొదటి ఔషధం అన్నారు. డీఎల్బీసీఎల్ ఇది ఎన్హెచ్ఎల్ అత్యంత సాధారణ రూపమన్నారు. చికిత్సకు కష్టమైన వ్యాధి అన్నారు. పోలటుజూమాబ్ ఒక కొత్త తరగతి యాంటీ - సీడీ79బీ యాంటీబాడీ ఔషధం కాంబినేషన్ (ఏడీసీ) అని పేర్కొన్నారు. ఈ ఔషధం ట్రయల్ డేటా నుంచి డేటా మాభ్ధేరా/రితుక్సన్ ప్లస్ సైక్లోఫాస్ఫామైడ్, డోక్సోరోబిసిన్, విన్‌క్రిస్టీన్, ప్రిడ్నిసోన్ (ఆర్-) అన్నారు. ఈ వ్యాధి పురోగతి, పునఃస్థితి, మరణ ప్రమాదంలో 27 శాతం తగ్గింపును సూచిస్తుందని తెలిపారు. 2002లో కీమోథెరపీని స్వీకరించినప్పటి నుంచి డీఎల్బీసీఎల్ కోసం మెరుగైన క్లినికల్ ఫలితాలను ప్రదర్శించడంలో సుమారు 11 క్లినికల్ ట్రయల్స్ విఫలమయ్యాయని తెలిపారు. పొలాటుజుమాబ్ విజయం ఒక గొప్ప పురోగతి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 23 వేల మంది రోగులు మొదటిగా చికిత్స పొందారన్నారు. ఈ ఔషధం ఇప్పుడు 90 పైగా దేశాలలో ఆమోదించబడిందన్నారు. ఆంకాలజీలో నేషనల్ కాంప్రహెన్సివ్ క్యాన్సర్ నెట్‌వర్క్ (ఎన్సీసీఎన్) క్లినికల్ ప్రాక్టీస్ గైడ్‌లైన్స్ క్రింద డీఎల్బీసీఎల్ చికిత్స మొదటి శ్రేణి చికిత్సకు కీమోథెరపీతో కలిపి పొలాటుజుమాబ్ ఇప్పుడు ఒక ప్రాధాన్యమైన నియమావళి అన్నారు.ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, బీఎంటీ వైద్యుడు డాక్టర్ పవన్ కుమార్ బీ మాట్లాడుతూ పొలాటుజుమాబ్ వంటి కొత్త చికిత్సలు వ్యాధిని మరింత లక్ష్యంగా చేసుకోవడానికి ప్రత్యేకంగా రూపొందించబడ్డాయని తెలిపారు. కొత్తగా రోగ నిర్ధారణ చేయబడిన రోగులకు, అధికంగా ప్రమాదంలో ఉన్న వారికి కూడా ముందుగానే అందించాలన్నారు. ఈ చికిత్సలు మనుగడ రేటును, మొత్తం ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని తెలిపారు.

# కొలకత్తా టేల్స్ బుక్ విడుదల



ముషీరాబాద్, /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :కొలకత్తా టేల్స్ " 49 కథల సేకరణ ద్వారా 7 జానర్స్ గా విభజించబడింది.ప్రతి జానర్లో 7 కథలు ఉంటాయి. ఇవి కొలకత్తా నగరపు చరిత్ర, సంస్కృతి మరియు ఆత్మను ప్రతిబింబిస్తాయి. యాంత్రికం, కల్పన, చరిత్ర, త్రిల్లర్ లు, హారర్, రొమాన్స్, ఫాంటసీ మరియు సైన్స్ ఫిక్షన్ వంటి జానర్ లతో కలిసి కొలకత్తా యొక్క సారంశా న్ని కలిగి ఉంటుంది.ప్రతి కథలో కొలకత్తా యొక్క విభిన్న పార్శ్వాలను చూపిస్తూ, కొలకత్తా నగరపు గోప్యమైన చరిత్రల నుండి ఎల్ జీ బీ టీ – కథలు, కుట్రలు మరియు పూర్వపు యుద్ధాల వరకు విస్తృతంగా ఉంటాయి.ఈ సమాహారంలో 7 అనే సంఖ్యతో మతం, పురాణాలూ, అతిశయం మరియు తత్వశాస్త్రాలతో ముడిపడి ఉన్న ప్రతీకలు పెనవేసుకొని ఉన్నాయి."కొలకత్తా కథలు " కొలకత్తా యొక్క సాహిత్య వారసత్వాన్ని కొనసాగిస్తూ, గొప్ప రచయితలయిన రబీంద్రనాథ్ ఠాగూర్, బంకిమ్ చంద్ర ఛటో పాధ్యాయ, శరత్ చంద్ర చటోపాధ్యాయ, సత్యజిత్ రే మరియు సునీల్ గంగోపాధ్యాయ వంటి వారి రచయితల కృషికి స్ఫూర్తిని పొంది రచయిత కౌండిన్య సాయి చక్రవర్తి మనకు కొలకత్తా నగరపు వీధులు మరియు కథలగుండా ప్రయాణం చేయిస్తాడు.8686560271 కు మెసేజ్ చేసి పుస్తకమ్ గూర్చి వివరాలు తెలుసుకోవచ్చు.

# గీతం స్కాలర్ కొప్పుల సురేష్‌కు డాక్టరేట్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరా బాద్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి కొప్పుల సురేష్, డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'యురేనియం, స్ట్రోంటియం, సీసీయంల తొలగింపు కోసం (స్థిరమైన లోహ-సేంద్రీయ (ఫ్రేమ్ వర్క్), వాటి మిశ్రమాల సంశ్లేషణ, లక్షణం' అనే అంశంపై అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్.సురేంద్ర బాబు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.సముద్రపు నీరు, భూగర్భ జలాలలో హెవీ మెటల్ కాలుష్యం ఒక క్లిష్టమైన సమస్య. ఇది పర్యావరణం, మానవ ఆరోగ్యానికి గణనీయమైన నష్టాలను కలిగిస్తుంది. ఈ మూలకాలు మానవులు, ఇతర జీవులకు తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. పలు లోపా-సేంద్రీయ (ఫ్రేమ్ వర్క్ ల యాసిడ్-స్థిరమైన మిశ్రమాలను సంశ్లేషణ చేయడంపై ఈ పరిశోధన దృష్టి సారించింది. ఇది సముద్రపు నీటి ద్రావణాల నుంచి కాలుష్యాన్ని తొలగించడానికి విజయవంతంగా ఉపయోగపడ్డాయని డాక్టర్ సురేంద్ర తెలియజేశారు. అంతేగాక ఈ కాలుష్య కారణాలను సముద్రపు, అణు వ్యర్థాల నుంచి సమర్థంగా తొలగించామన్నారు. ఈ పరిశోధన ద్వారా ప్రజారోగ్యంలో హెవీ మెటల్ కాలుష్యం వల్ల కలిగే పర్యావరణ ప్రమాదాలను పరిష్కరించడానికి ఉపకరించినట్టు ఆయన తెలిపారు. సురేష్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సెన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : పీఏసీ చైర్మన్‌గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు అభినం దనలు తెలిపారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అన్వర్ షరీఫ్, శ్రీను పటేల్, మహేందర్ ముదిరాజు, చంద్రిక ప్రసాద్ గౌడ్, హఫీజ్ పెట్ కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్,నారేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణ, జనరల్ సెక్రటరీ కె.వి ప్రసాద్ రావు, ట్రెజరర్ సుభాష్ బాబు, ఈసీ మెంబర్స్ నరేంద్ర ప్రసాద్, లక్ష్మీపతి రాజు, ఆరెకపూడి బాలకృష్ణ, యెబూ, వీరారెడ్డి, దుర్గ రెడ్డి, సురేష్ అద్దంకి, విరపనేని శ్రీనివాస్ రావు, శ్రీనివాసరావు తదితరులు ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.

# సెమీ కండక్టర్ బలోపేతానికి ఐఈఎస్ఏ, సెమీ భాగస్వామ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారత్ను గ్లోబల్ సెమీకండక్టర్ వ్యాల్యూ చైన్లో మరింత పటిష్ఠం చేయడం లక్ష్యంగా సెమీ, ప్రపంచ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ డిజైన్, తయారీ రంగాలను కలిపే ఇండియా ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ అసోసియేషన్ (ఐఈఎస్ఏ)తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని ప్రకారం ఐఈఎస్ఏ, సెమీకి భారతదేశంలో ప్రతినిధిగా వ్యవహరిస్తుంది.

భారతదేశంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖ పరిశ్రమ సంస్థ ఐఈఎస్ఏ ప్రపంచ సెమ కుటుంబంలో భాగం అవుతుంది. సెమీకండక్టర్ ఫ్యూచర్ను రూపొందించడం అనే థీమ్తో గ్లోబల్ లీడర్లు, సెమీకండక్టర్ పరిశ్రమ నిపుణులు, ముఖ్య వాటాదారులను ఒకచోట చేర్చే లక్ష్యంతో జరిగిన సెమికాన్ ఇండియా 2024 ప్రారంభమైన కీలక సమయంలో ఈ ప్రకటన వచ్చింది.

ఈ సందర్భంగా సెమీ ప్రెసిడెంట్, సీఈవో అజిత్ మనోచా మాట్లాడుతూ భారతదేశం సెమీకండక్టర్ స్పేస్లో అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. అనేక ప్రపంచ కంపెనీలు ఇప్పటికే దేశంలోని సెమీకండక్టర్ పరిశ్రమలోని అవకాశాలను అన్వేషిస్తున్నాయని తెలిపారు. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రపంచ ప్రమాణాలు, నెట్వర్క్, వనరులతో భారతదేశ ఆశయాలను పటిష్టం చేస్తున్నామన్నారు. డిజైన్, తయారీ, ఉత్పత్తి సామర్థ్యాలను పెంచడానికి ప్రపంచ భాగస్వామ్యాలు, పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. ఇది ఉత్పాదక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశం 'సెమీకండక్టర్ పవర్హౌస్' గా మారాలనే ఆశయాన్ని బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' కు అనుగుణంగా దేశీయ తయారీని మెరుగుపరుస్తాయని తెలిపారు.

# నక్క ఫౌండేషన్ వారిచే గురుపూజోత్సవ వారోత్సవాలు అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

- ఉపాధ్యాయులతోనే దేశం ముందుకు సాగుతుంది
- పిల్లలు తమ భవిష్యత్తును ముందే గ్రహించుకొని భవిష్యత్తులో ఎదగాలి
- నక్క ఫౌండేషన్ చైర్మన్, విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసెప్టెంబర్ 5న మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నక్క ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. మొదట సెప్టెంబర్ 5వ తేదీన శ్రీ మతి నక్క వెంకటమ్మ యాదవ్ శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హయత్నగర్, ప్రైమరీ పాఠశాల, హయత్నగర్ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. 6వ తేదీన శ్రీ మతి నక్క భాగమ్మ అలియాస్ బాలమ్మ యాదవ్ శ్రీ నక్క వెంకటస్వామి యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాహెబ్నగర్, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. సెప్టెంబర్ 11వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనస్థలిపురం, ప్రైమరీ పాఠశాల నందు ఉపాధ్యాయులకు సన్మానం చేస్తు ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గలత, విజయభాస్కర్రెడ్డి, ప్రైమరీ స్కూల్ విమలకు ఈసందర్భంగా నక్క శ్రీనివాస్యాదవ్ అభినందనలు తెలిపారు. భారతీయ సంస్కృతిలో గురువు స్థానం అత్యంత విశిష్టమైనదని, సమున్నతమైనదని, గౌరవ ప్రదమైనదని అటువంటి గురువులను సత్కరించుకునే రోజే సెప్టెంబర్ 5 అన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదేనని, ఒక వ్యక్తి, సమాజం, జాతి నడవడికకు, పురోగతికి, శ్రేయస్సుకు మార్గదర్శనం ముమ్మాటికి గురువేనన్నారు. తమ ఫౌండేషన్ అయిన శ్రీ మతి నక్క వెంకటమ్మ యాదవ్ శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ ఫౌండేషన్ ద్వారా విద్యా వికాసం పేరిట అనేక కార్యక్రమాలు చేపట్టామని ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మన దేశానికి ఉపాధ్యాయులు రాష్ట్రపతులుగా అవ్వడం దాని పరంపర కొనసాగే విధంగా ఉపాధ్యాయ లోకం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన ఆకాంక్షించారు. పేదలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం మరింత శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును ముందే గ్రహించుకొని భవిష్యత్తులో ఎదగాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. రంగారెడ్డితో పాటు పలు జిల్లాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి స్వయంగా ఉపాధ్యాయులను సత్కరించామని ఈ సందర్భంగా విద్యాభిమాని తెలిపారు.

# ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం



కొంపల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ జారీ చేసిన సూచనలకు కట్టుబడి డా. టి. రఘునాథ్ స్వామి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ ( పి సి పి ఎన్ డి టి ) చట్టం, గర్భం యొక్క వైద్య రద్దు ( ఎంపీపీ ) చట్టం, సరోగసీ చట్టం, ఆయుష్మాన్ భారత్ యొక్క అమలు, వెక్టర్-బోర్న్, కమ్యూనికేబుల్ డిసీజెస్, రొటీన్ ఇమ్యునైజేషన్, చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ పై అవగాహన కల్పించారు. బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన అన్ని చట్టాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రోగ్రామ్ అధికారులతో మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ప్రైవేట్ హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్ల మేనేజింగ్, మెడికల్ డైరెక్టర్లు, గైనకాలజిస్ట్, రేడియాలజిస్టులు, పాథాలజిస్టులకు పర్యవేక్షణపై ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సి.ఎం.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, కండ్లకోయలో శిక్షణ నిర్వహించారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం హాజరు అయ్యారు.




హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ...డా రఘునాథ్ స్వామి ప్రైవేట్ హెల్త్కేర్ నిపుణులు పూర్తి సమాచారం, చట్టపరమైన, నియంత్రణ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా శిక్షణలు అవసరమని అన్నారు. ఈ సెషన్లు రోగి హక్కులను పరిరక్షించడానికి, నైతిక వైద్య విధానాలను నిర్ధారించడానికి, ప్రజారోగ్య ప్రమాణాలను నిర్వహించడానికి రూపొందించబడిన ముఖ్యమైన ఆరోగ్య చట్టాలను ఎలా అమలు చేయాలి, ఎలా పర్యవేక్షించాలి అనే దానిపై క్లిష్టమైన మార్గదర్శకత్వాన్ని అందిచారు. ఈ శిక్షణలు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో విధానాలను ప్రామాణీకరించడానికి, సంరక్షణ నాణ్యతలో ఏకరూపతను నిర్ధారించడానికి, ఆడిట్లు, తనిఖీలను సమర్ధవంతంగా నిర్వహించడానికి ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను సిద్ధం చేయడంలో సహాయపడతాయని తెలిపారు.

# ఘనంగా ఆటోనగర్ న్యూ ఇసుక లారీ అడ్డా అసోసియేషన్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు, లారీ యజమానులు**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఆటోనగర్ న్యూ ఇసుక లారీ అడ్డా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అద్యక్షులు మంచిరెడ్డి రాజేందర్రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సలాముద్దిన్, రాష్ట్ర ఇసుక లారీ సంఘం అధ్యక్షులు యాదగిరిగౌడ్, న్యూ అడ్డా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సందీప్రెడ్డి, ఉపాద్యక్షులు బీసం యాదగిరి, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు వర్దం బీరయ్య, కడారి మల్లేశ, పందుల యాదగిరి, ఆరుట్ల రాజు యాదవ్, పిసాటి జంగారెడ్డి, లక్కి గౌడ్లు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం అన్నదాత ఆటోనగర్ న్యూ అడ్డా అసోసియేషన్ ఉత్సవ కమిటి అధ్యక్షులు జగదీష్ యాదవ్ ను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. న్యూ ఇసుక లారీ న్యూ అడ్డా అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్మికులు, లారీ యజమానులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాధుడి కృపకు పాత్రలు అయ్యారు.

# శ్రీ బాల గంగాధర్ తిలక్ యూత్ అసోసియేషన్ వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

- స్వామి వారికి ప్రత్యేక పూజలు
- ఎమ్మెల్యేను సత్కరించిన ఐనాల వినయ్ పటేల్
- ఎమ్మెల్యేను సత్కరించిన నిర్వాహకులు ఐనాల వినయ్ పటేల్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్లో శ్రీ బాలగంగాధర్ తిలక్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు అయినాల వినయ్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపాన్ని న కిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు అయినాల వినయ్ పటేల్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. శ్రీ బాలగంగాధర్ తిలక్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఇంత పెద్ద ఎత్తున వినాయక ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని ఈ స ందర్భంగా ఎమ్మెల్యే వీరేశం కొనియాడారు. ఉత్సవాలను భక్తి శ్రద్దలతో శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

# కళాపీఠ్ చైర్మన్ మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలిశెట్టి సంజయ్కుమార్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం బ్యాంక్ కాలనీ గాయత్రినగర్లో కళాపీట్ చైర్మన్ మనోహర్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్ పాల్గొని గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాపేట్ చైర్మన్ మనోహర్ సంజయ్కుమార్ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్కుమార్ మాట్లాడుతూ కళాపీట్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవ త్సరాలుగా సంగీత నృత్య కళాకారుల రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేస్తు ప్రోత్సహిస్తున్నందుకు కళాపీట్ సంస్థ చైర్మన్ మనోహర్, సిబ్బంది అభినందనీయులన్నారు. గణేష్ నవరాత్రులు భక్తి శ్రద్దలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. గణనాధుడు ప్రజలందరికి సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు చేకూర్చాలని భగవంతుని ప్రార్ధించినట్లు ఆయన సంజయ్కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి, సరస్వతి, శ్రీను, బాబ్లీ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను మెరుగుపరుచుకునేందుకు కంపెనీలకు ఆర్థికంగా తోడ్పాటు




- రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య శాఖ,ఐటీఈ అండ్ సీ
- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, డాక్టర్ జయేష్ రంజన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జాతీయ భద్రత కోసం కొత్త సామర్థ్యాలను అన్వేషించడం అనే థీమ్తో సీఐఐ తెలంగాణ సెప్టెంబర్ 11న హైదరాబాద్లో రక్షణ,అంతరిక్ష రంగాలపై సదస్సును నిర్వహించింది. రక్షణ రంగానికి చెందిన ప్రముఖ పరిశ్రమల ప్రముఖుల తో పాటు ప్రభుత్వంలోని సీనియర్ నిపుణులు ఈ సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా

తెలంగాణ పరిశ్రమలు, వాణిజ్య శాఖ, ఐటీఈ అండ్ సీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ జయేష్ రంజన్ మాట్లాడుతూ, రక్షణ, ఏరోస్పేస్లో రాష్ట్రం వ్యూహాత్మక పాత్రను చాటి చెప్పారు. ఈ ప్రాంతం ఆరు దశాబ్దాల వారసత్వాన్ని నొక్కి చెప్పారు. టెక్నాలజీ అప్గ్రేడ్లు, తయారీని పెంచే లక్ష్యంతో కూడిన ఎంఎస్ఎంఈ పాలసీని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కంపెనీలు తమ సాంకేతికతను మెరుగుపరచుకోవడానికి మద్దతు ఇచ్చే మొదటి రాష్ట్రంగా అవతరిస్తున్నాం అన్నారు.మౌలిక సదుపాయాలు, ప్రతిభ, ఆవిష్కరణల ప్రాముఖ్యతను డాక్టర్ రంజన్ నొక్కి చెప్పారు.ప్రైవేట్ రంగ సహకారంతో తెలంగాణ ఒక బలమైన పర్యావరణ వ్యవస్థను పెంపొందిం చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.రక్షణ, అంతరిక్ష రంగాలలో పురోగతి ద్వారా జాతీయ భద్రతను బలోపేతం చేసే లక్ష్యంతో కూడిన క్లిష్టమైన చర్చలపై ఈ సదస్సు దృష్టి సారించింది. రక్షణ సామర్థ్యాలను పెంపొందించడం, జాతీయ భద్రతకు సంబంధించి వినూత్నతలు, స్టార్ట్-అప్లను ప్రోత్సహించడం, ప్రపంచ ఏరోస్పేస్, రక్షణ డిమాండ్లను తీర్చడానికి భారతీయ తయారీ సేవల భవిష్యత్తును రూపొందించడం వంటి కీలక అంశాలు వీటిలో ఉన్నాయి. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాన్ని మరింత పెంచేందుకు చేపట్టిన కార్యక్రమాలు,వ్యూహాత్మక ప్రణాళికలను ప్రముఖం గా చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో సీఐఐ తెలంగాణ చైర్మన్,భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి డి. ప్రసాద్ స్వాగతోప న్యాసం చేశారు. భారతదేశ అభివృద్ధి చెందుతున్న రక్షణ,అంతరిక్ష రంగాల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు.ఆయన మాట్లాడుతూ ,ప్రైవేట్ రంగం రక్షణ అవసరాలకు సంబంధించి అంతరిక్ష ఆధారిత వ్యవస్థల రూప కల్పన, తయారీలో ఎక్కువగా పాల్గొంటోంది. కార్యాచరణ సామర్థ్యాలు,ఆర్థిక వ్యవస్థ రెండింటినీ మెరుగుపరుస్తుందని తెలంగాణ కీలక పాత్రను నొక్కిచెప్పారు. నేడు రాష్ట్రం ఈ రెండు రంగాలలో జాతీయ, ప్రపంచ అవసరాలకు దోహదపడే అనేక సంస్థలను కలిగి ఉంది అన్నారు. ఈ రంగాలలో స్వావలంబన, ప్రగతిశీల విధాన సంస్కరణల వైపు భారతదేశం ప్రయాణిస్తున్న ఈ సదస్సు ప్రముఖం గా చాటిచెప్పింది. సీఐఐ తెలంగాణ డిఫెన్స్, ఏరోస్పేస్ ప్యానెల్ కో-కన్వీనర్, రఘు వంశీ మెషిన్ టూల్స్ ప్రై.లి. మేనేజింగ్ డైరెక్టర్ వంశీ వికాస్ పరిశ్రమలలో ఆశాజనకమైన వృద్ధిని నొక్కి చెప్పారు. 2024కి గాను 74.7 బిలియన్ డాలర్ల రక్షణ బడ్జెట్తో భారత్ ప్రపంచవ్యాప్తంగా బలమైన సైనిక బలగాలలో ఒకటిగా ఉందని వికాస్ అన్నారు. భారత్ వ్యూహాత్మక ప్రాముఖ్యత ను వివరించారు. వినూత్నతలో గణనీయమైన పురోగతిని,ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ లకు అందుతున్న మద్దతును ప్రశంసించారు .స్టార్టప్లు,రక్షణ ఉత్పత్తి, పరిశోధనలకు, సాంకేతిక అంతరాలను తగ్గించడానికి తెలంగాణ కేంద్ర బిందువుగా ఉంది అన్నారు. జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి సామర్థ్యాలను పెంపొందించడానికి, పరిశ్రమల సహకారాన్ని పెంపొందించడానికి ఈ సమావేశం ఒక వేదికగా పనిచేస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ స్థితిగతు ల గురించి కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్మెంట్ కమాండెంట్ మేజర్ జనరల్ హర్ష్ ఛిబ్బర్, వీఎస్ఎం, లోతైన విశ్లేషణను అందించారు. రక్షణలో స్వయం సమృ ద్ధం పాత్రను వివరించారు. జాతీయ భద్రత అనేది సమష్టి బాధ్యత,ప్రపంచ వ్యవహారాల్లో వృద్ధి చెందుతున్న అరాచకం భారతదేశం తన భద్రతా వ్యూహాలను పునఃపరిశీలించాల్సిన అవసరాన్ని ఏర్పరుస్తోంద న్నారు.అలీన విధానం,భాగస్వామ్యాలు ఎలా అవకాశాలను అందిస్తాయో, అదే విధంగా గణనీయ నష్టాలను కూడా తెచ్చిపెడుతున్నాయని చెప్పారు. స్వదేశీకరణ, వినూత్న తల ద్వారా దేశం తన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మిశ్రా ధాతు నిగమ్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కె ఝా వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశ రక్షణ ఉత్పత్తి, ఎగుమతి సామర్థ్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు.గత సంవత్సరం, భారత్ రక్షణ ఉత్పత్తిలో విశేషమైన 20% వృద్ధిని సాధించింది, 30 దేశాలకు ఎగుమతులతో రూ. 1.27 లక్షల కోట్లకు చేరుకుంది. ఇందులో హైదరాబాద్ సహకారం చాలా ముఖ్యమైంది. ఇది ఒక కీలకమైన రక్షణ, ఏరోస్పేస్ హబ్గా ఏర్పడిందని డాక్టర్ ఝా అన్నారు. అద్భుతమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ, మెటీరియల్స్, టెక్నాలజీ ఆవిష్కరణలలో ఈ ప్రాంతానికి గల భవిష్యత్ వృద్ధి అవకాశాలను కూడా వివరించారు.

# ఎమ్మెల్యే చొరవతో అందుబాటులోకి ఖబరస్తాన్



హైదరాబాద్, మేజర్న్యూస్: ఓల్డ్ కస్టమ్ బస్తీలోని ఖబరస్థాన్లో మిగిలిన అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఖబరస్థాన్ ఏర్పాటు చేయాలని స్థానికులు చేస్తున్న డిమాండ్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కృషితో నెరవేరి అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు పలువురు ముస్లీం ప్రముఖులు పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి ఆధ్వర్యంలో బుధవారం వెస్ట్ మారేడ్పల్లిలోని తన కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ను కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. తమవారు ఎవరైనా మరణిస్తే ఖననం చేసేందుకు స్థానికంగా ఖబరస్థాన్ అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. 50 సంవత్సరాల నుండి ఖబరస్థాన్ ఏర్పాటు చేయాలని అనేకమంది ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలను కోరుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సనత్ నగర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నాటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తమ సమస్యను విన్నవించారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని సమస్య పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. బస్తీకి ఆనుకొని ఉన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్కు చెందిన స్థలం భావించి స్కూల్ యాజమాన్యంతో చర్చించి 2 ఎకరాల స్థలం కేటాయింపుకు ఒప్పించారు. అదేవిధంగా ఖబరస్థాన్ నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుండి 3 కోట్ల రూపాయలు చేయించి పనులు చేపట్టడం జరిగింది. దీంతో ఖబరస్థాన్ అందుబాటులోకి వచ్చింది. సుదీర్ఘ కాలంగా ఉన్న తమ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఖబరస్థాన్లోని మిగిలిన పనుల గురించి దృష్టికి తీసుకురాగా త్వరలోనే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ను కలిసిన వారిలో ఓల్డ్ కస్టమ్కు చెందిన సాబేర్ అలీ, మక్బూల్, అబ్బాస్, వాహెద్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

# నిథమ్లో టూరిజం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (నిథమ్) గచ్చిబౌలి,హైదరాబాద్లో టూరిజం కోర్సులు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. తెలంగాణ ప్రభుత్వ అమోధిత కళాశాల నిథమ్లో ఇంటర్,డిగ్రీలో బి.ఎస్సీ,బి.బి.ఎ.,ఎం.బి.ఎ., అడ్మిషన్ల ప్రక్రియకోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. టూరిజం,హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు జాతీయ,అంతర్జాతీయ స్థాయి కంపెనీలలో పనిచేసే అవకాశం లభిస్తోందని,క్యాంపస్ ఇంటర్వ్యూలతోపాటు దేశంలోని హాస్పిటాలిటీ ఇండస్ట్రీలో అనేక అవకాశాలు లభిస్తాయి. జాతీయ స్థాయి విద్యా విధానంతో నిథమ్లో ఉన్నత ప్రమాణాలతో కోర్సులు అందిస్తుందని, అడ్మిషన్ ఇతర వివరాలకు హైదరాబాద్లో ఉన్న నిథమ్ ఫోన్ 9553700034 లేదా 9553700035 నెంబర్లో సంప్రదించాలన్నారు.

# గ్రోవెల్ గ్రూప్ కార్నివెల్..

- ప్రారంభంతో పెట్ ఫుడ్ కేటగిరీలోకి
- కార్నివెల్ సరైన పెంపుడు జంతువుల పోషణ కోసం మానవ-గ్రేడ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : 1994 నుండి ఆక్వాకల్చర్ ఫీడ్లు, ఆక్వా హెల్త్కేర్ మరియు సీఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో ప్రముఖ లీడర్గా ఉన్న గ్రోవెల్ గ్రూప్, బుధవారం తన కొత్త పెంపుడు జంతువుల ఆహార బ్రాండ్కార్నివెల్ను ప్రారంభించడం తో వేగంగా అభివృద్ధి చెందుతున్న పెంపుడు జంతువుల ఆహార రంగంలో వ్యూహాత్మకంగా తన విస్తరణను ప్రకటించింది.

కోవిడ్ తర్వాత, పెంపుడు జంతువులతో బంధం ఎక్కువగా బలపడింది, పెంపుడు జంతువుల పెంపకంలో ఒక పరిణామానికి దారితీసింది. ఈ మార్పు పెంపుడు జంతువులను సహచరులుగా పెంచుకునే భావోద్వేగ మానసిక ప్రయోజనాలపై పెరిగిన అవగాహనను ప్రతిబింబిస్తుంది. ఇది వాటి సంరక్షణ కోసం మరింత అభివృద్ధి చెందిన అవసరాలకు దారి తీస్తుంది. ఈ దృష్టివిషయాన్ని గుర్తించి, పెంపుడు జంతువుల పోషకాహారం యొక్క పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా, పెంపుడు జంతువుల పోషకాహారం గురించి కొత్త లైన్ కార్నివెల్ను మేము ప్రారంభించామని,

గ్రోవెల్లోని ప్రమోటర్ గ్రూప్ ఎమ్ఎస్ఆర్

కార్తీక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జంతు పోషణలో 50 ఏళ్లకు పైగా నైపుణ్యంతో యునైటెడ్ స్టేట్స్లో రూపొందించబడింది. గ్రోవెల్ యొక్క అంతర్గత బృందం ద్వారా భారతీయ మార్కెట్కు జాగ్రత్తగా స్వీకరించబడింది, కార్నివెల్ ప్రీమియం నాణ్యత, భద్రత కోసం ప్రపంచ ప్రమాణాలను కలిగి ఉంది. భారతీయ పెంపుడు జంతువుల మార్కెట్ 2027 నాటికి 25% కంటే ఎక్కువ ఒక బిలియన్ డాలర్లను అధిగమించే దిశగా పయనిస్తోంది. పెంపుడు జంతువుల దత్తత పెరగడం,అధిక నాణ్యత పోషకాహారం పట్ల వినియోగదారుల ప్రాధాన్యతలను అభివృద్ధి చేయడం, పట్టణ గృహాలలో పునర్వినియోగపరచ లేని ఆదాయాలు పెంచడం ద్వారా ఈ పెరుగుదల నడపబడుతుం దని తెలిపారు. పెంపుడు జంతువుల ఆహార పరిశ్రమను స్వయం సమృద్ధిగా దేశీయంగా పటిష్టంగా మార్చేందుకు మేము కృషి చేస్తున్నందున, రాబోయే నెలల్లో ఎగుమతులను ప్రారంభించబోతున్నాట్లు వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న రంగంలో దేశం యొక్క ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము. గ్రోవెల్ పెట్ న్యూట్రిషన్ బిజినెస్ హెడ్ జెఎస్ రామ కృష్ణ తెలిపారు.పెంపుడు జంతువుల ఆహార బ్రాండ్ల సంఖ్య పెరుగుతూనే ఉన్నందున, సరసమైన ధరల వద్ద అధిక-నాణ్యత కలిగిన ఆహారం కోసం గుర్తించదగిన అంతరం మిగిలి ఉంది.దాని వంటకాల్లో 'తాజా మాంసం' 'సూపర్ఫుడ్స్', కుక్కలు, పిల్లులు రెండింటికీ సరిపోయే విధంగా తే య రా ం చే సే భారతదేశంలో ఉన్న ఏకైక బ్రాండ్, కార్నివెల్ అన్నారు. అవసరమైన పోషకాలు, విటమిన్ల



యొక్క మా యాజమాన్య కలయిక వివిధ జీవిత దశలలో పెంపుడు జంతువుల సంపూర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ప్రతి వంటకం రాజీలేకుండా సువాసన రుచికి హామీ ఇస్తుంది (1000 పెంపుడు జంతువులకు సంబంధించిన విస్తృతమైన ట్రయల్స్ ప్రకారం 96% రుచి ఉంటుంది). కార్నివెల్ ప్రారంభంతో, మేము పెంపుడు జంతువుల యజమానులకు వారి పెంపుడు జంతువుల నిర్దిష్ట అవసరాలను తీర్చే మెదడు అభివృద్ధి జాయింట్ సపోర్ట్ నుండి బరువు నిర్వహణ చర్మం,కోట్ (బొచ్చు) ఆరోగ్యానికి విభిన్న రకాల ఉత్పత్తులను అందించడానికి కట్టుబడి ఉన్నాము.జీఎమ్ఓ లేని అధిక-నాణ్యత పదార్థాలతో తయారు చేయబడింది,దేశంలో సగర్వంగా తయారు చేయబడిన అన్ని ఉత్పత్తుల తో పెంపుడు జంతువులకు సాధ్యమైనంత ఉత్తమమైన పోషకాహారాన్ని అందజేయడం మా లక్ష్యం అన్నారు.గ్రోవెల్ గ్రూప్ ఆక్వాకల్చర్ ఫీడ్లు, ఆక్వా హెల్త్కేర్ సీఫుడ్ ప్రాసెసింగ్లో అగ్రగామిగా ఉంది, పరిశ్రమలో 30 సంవత్సరాలకు పైగా వారసత్వం ఉంది. ఆవిష్కరణ, నాణ్యత జంతు సంక్షేమానికి కట్టుబడి, గ్రోవెల్ గ్రూప్ పెంపుడు జంతువులు పశువులకు ప్రీమియం పోషకాహార పరిష్కారాలను అందించడానికి ప్రయత్నిస్తుంది. భారతదేశంలోని 26 రాష్ట్రాలలో 173 జిల్లాల్లో విస్తరించి ఉన్న విస్తృత పంపిణీ నెట్వర్క్ 20 దేశాలకు ఎగుమతి చేయడంతో, గ్రోవెల్ గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చడానికి అంకితం చేయబడింది. మరింత సమాచారం కోసం దయచేసి దీనికి లాగిన్ చేయండి



కాప్రా, మేజర్ న్యూస్ : ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రింజూ ప్రో మినీ థియేటర్ ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బబ్బీ,చందన్ లు ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి,పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి,సాయిజైన్ శేఖర్,పెద్దావురం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సినీ గీతాలు..

సెవెన్ హిల్స్ సినీ గీతాల కార్య క్రమం త్యాగరాయ గానసభలో జరిగింది.వీ.ఏడుకొండల రావు సెవెన్ హిల్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు వ- ను జీ వీ ఆర్ ఆరాధన కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదిబండి

